


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 124, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, ఆదివారం - 09- జూన్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఛత్తీస్ గఢ్‌లో మరో ఎన్ కౌంటర్

### ఐదుగురు నక్సలైట్లు మృతి, ముగ్గురు జవాన్లకు గాయాలు



చత్తీస్ గఢ్ : చత్తీస్ గఢ్ లో భద్రతాబలగాలు, మావోయిస్ట్ ల మధ్య ఎదురుకాల్పుల ఘటనలు కొనసాగుతున్నాయి. తాజాగా, శుక్రవారం నారాయణపూర్-దంతెవాడ సరిహద్దు ప్రాంతంలో భద్రతాబలగాలు, మావోయిస్ట్ ల మధ్య మరో ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్ కౌంటర్ లో ఐదుగురు నక్సల్స్ మరణించారు. ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. నారాయణపూర్-దంతెవాడ మిగతా..2లో



## లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ... సీడబ్ల్యూసీ తీర్మానం

త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని రాహుల్ గాంధీ చెప్పినట్లు వెల్లడించిన కాంగ్రెస్ వర్గాలు

రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉండాలని తామంతా

## ఈనెల 19 నుంచి జగన్ కేసుల విచారణ!



విజయవాడ : ఈనెల 19 నుంచి జగన్మోహన్ రెడ్డికి బ్యాండ్ బాజా బారాత్ మొదలు కానుంది. జగన్ మీద వున్న కేసుల విచారణ ఆరోజు నుంచి సీబీఐ కోర్టు ప్రారంభించనుంది. ఇంతకాలం ముఖ్యమంత్రి హోదాలో వున్నాకాబట్టి, ప్రజాసేవలో తలమునకలైపోయి వుంటా కాబట్టి సీబీఐ విచారణకు హాజరు కాలేనంటూ జగన్ తప్పించుకుని తిరిగారు. ఇప్పుడు జగన్ మామూలు ఎమ్మెల్యే కాబట్టి, ఆయను విచారణకు హాజరయ్యేలా ఆదేశించాలని కోరుతూ సీబీఐ కోర్టులో సీబీఐ అధికారులు పిటిషన్ దాఖలు చేసే అవకాశం వుంది. మొత్తమ్మీద మేటర్ ఏంటంటే, జగన్ క్రమంగా చట్టం, న్యాయం చేతుల్లోకి ప్రవేశించబోతున్నారు. జగన్ జీవితంలో రాబోయే రోజులు ఎలా వుండబోతున్నాయో చెప్పడం కంటే, చూడడం బెటర్.

# 12న ప్రమాణ స్వీకారం

- చంద్రబాబు ముహూర్తం ఫిక్స్
- ఈవెంట్ వేదిక ఎక్కడంటే !
- మోదీ కోసం మార్పు
- వైఎస్ జగన్‌కు ఆహ్వానం



అమరావతి: కేసరపల్లి ఐటీ పార్క్‌కోస్తా లీడర్ ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ముహూర్తం ఖరారైంది. గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద 12వ తేదీ ఉదయం 11.27 గంటలకు చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు టీడీపీ నాయకులు, అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. ఉమ్మడి రాష్ట్రం విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ మూడో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మొదటగా మొదటగా ఎయిమ్స్ సమీపంలోని స్థలాన్ని పరిశీలించారు. అయితే ప్రధాని నరేంద్రమోదీ, ఎన్డీయే కూటమి ముఖ్యనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చే అవకాశం ఉండడం, టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో అధికారులు, టీడీపీ నేతలు ఆ ప్రాంతం అనువుగా ఉండదని భావించారు. ఈ నేపథ్యంలోనే గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. మిగతా..2లో

## జూన్ 9న రాత్రి 7.15 గంటలకు ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్న మోదీ

వరుసగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ

మోదీతో ప్రమాణ స్వీకారం చేయించనున్న రాష్ట్రపతి

అదే సమయంలో క్యాబినెట్ సభ్యులతోనూ ప్రమాణ స్వీకారం



ఢిల్లీ: వరుసగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారైంది. జూన్ 9వ తేదీ రాత్రి 7.15 గంటలకు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరగనుంది. నరేంద్ర మోదీతోనూ, మంత్రివర్గ సభ్యులతోనూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి ఓ ప్రకటన వెలువడింది. కాగా, టీడీపీ అధినేత చంద్రబాబు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వీరి భేటీ దాదాపు అరగంట పాటు సాగింది. అనంతరం చంద్రబాబు... అమిత్ షాను కలిశారు. బీజేపీ అగ్రనేతలతో సమావేశం అనంతరం చంద్రబాబు టీడీపీ ఎంపీలను కలిశారు. ఎన్డీయే పెద్దలతో సమావేశం వివరాలను చంద్రబాబు తమ ఎంపీలతో పంచుకున్నారు.

## డెన్మార్క్ మహిళా ప్రధానిపై దాడిని ఖండించిన మోదీ



- డెన్మార్క్ ప్రధాని మెట్టె ఫ్రెడెరిక్సన్ పై ఆగంతకుడి దాడి
- ప్రధానిని మరో ప్రాంతానికి తరలించిన భద్రతా సిబ్బంది
- దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్
- ఇలాంటి దాడులను సమర్థించబోమన్న భారత ప్రధాని మోదీ

## విభజనకు ముందు ఏపీ ఆర్థిక రాజధానిగా ఉండాలి..!!

### ఏపీ ప్రత్యేక హెూదాపై నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు..



అమరావతి : ఏపీ ప్రజల అభీష్టానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిందని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏపీ ప్రత్యేక హెూదాతో పాటు పలు అంశాల గురించి ఆయన మాట్లాడారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వడానికి కేంద్రం ఒప్పుకోకపోవడంతోనే 2018లో తన తండ్రి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారని తెలిపారు.62 ఏళ్లుగా అందరం కలిసి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. అంతే కాకుండా విభజనకు ముందు ఏపీ ఆర్థిక రాజధానిగా ఉండేదని అన్నారు. విభజన సమయంలో హామీలిచ్చిన కేంద్రాన్ని వాటిని అమలు చేయాలని కోరామని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ భాగస్వామ్యంతో మిగతా..2లో

# బిగ్ అలర్ట్..!!

- చంద్రబాబుతో మోదీ మార్క్ రాజకీయం
- మోదీ వ్యాఖ్యల వెనుక
- పవన్‌పై ప్రసంశలు



న్యూఢిల్లీ: ఢిల్లీ కేంద్రంగా కొత్త రాజకీయం మొదలైంది. మూడు పార్టీల కూటమి ఏపీలో ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమయ్యాయి. ప్రధాని మోదీ ఎన్డీఏ పక్ష నేతగా ఎన్నికయ్యారు. ఆ సమావేశంలో ఆసక్తి కర రాజకీయం చోటు చేసుకుంది. పవన్ కేంద్రంగా భవిష్యత్ రాజకీయంపై మోదీ అన్ని పార్టీల సమక్షంలోనే క్లారిటీ ఇచ్చేసారు. పరోక్షంగా చంద్రబాబు అలర్ట్స్ అందాయి. చంద్రబాబు చక్రం తిప్పుతారని భావిస్తున్న వేళ తాజా సంకేతాలు కొత్త చర్చకు కారణమవుతున్నాయి.

పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో జరిగిన ఎన్డీఏ మిత్రపక్షాల సమావేశంలో మోదీ మాట్లాడారు. కూటమికి మద్దతు తెలిపిన పార్టీలు, అధినేతలు, ఎంపీలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్డీఏ పక్షనేతగా ..ప్రధానిగా భాగస్వామ్య పక్షాల నేతలు ప్రతిపాదించారు. అందులో చంద్రబాబు సైతం ఉన్నారు. ప్రధానిగా మోదీ దేశానికి అవసరమైన సమయంలో బాధ్యతలు చేపట్టారన్నారు. ప్రపంచంలో భారత్ ప్రతిష్ఠ ను పెంచారన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ పరోగమిస్తుందని చెప్పుకొచ్చారు.ఇక, పవన్ కల్యాణ్ మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. ప్రధాని నాయకత్వం అవసరమని స్పష్టం చేసారు. ప్రధాని మోదీ పవన్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. పవన్‌కు మోదీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పవన్ పేరును ప్రత్యేకంగా ప్రధాని మోదీ ప్రస్తావించారు. మన సమక్షంలోనే పవన్ ఉన్నారు కాబట్టి పవన్ కల్యాణ్ అంటే ఒక సునామీ అని పేర్కొన్నారు. పవన్ అంటే పవనం కాదని.. సునామీ అని మోదీ పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు అఖండ విజయం అందజేశారని గుర్తుచేశారు.తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి పవన్ కల్యాణ్ చారిత్రాత్మక విజయం సాధించారని మిగతా..2లో


## నామినేటెడ్ ఛైర్మన్లు, డైరెక్టర్లు ఔట్...!



కొత్త సీఎస్ కీలక ఆదేశాలు, సీఎంవోలోనూ బదిలీలు

అమరావతి: ఏపీ ప్రభుత్వ కొత్త ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కీలక ఆదేశాలను జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లు, ఇతర సంస్థలకు సంబంధించి నామినేటెడ్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యుల రాజీనామాలను తెప్పించుకోవాలని ఆదేశించారు. వాటిని వెంటనే ఆమోదించాలని అన్ని శాఖల సెక్రటరీలకు స్పష్టం చేశారు. ఈ మేరకు ఉత్తర్వులను ఇచ్చారు.మరోవైపు ఏపీలో ముగ్గురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. వీరంతా కూడా ముఖ్యమంత్రి పేషీలో పని చేస్తున్నారు. వీరిని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మిగతా..2లో


## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రజనీకాంత్?



అమరావతి : ఈనెల 12న జరగబోయే చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి ఒక స్పెషల్ గెస్ట్ రాబోతున్నట్టు తెలుస్తోంది. ఆయన మరెవరో కాదు... 'సూపర్‌స్టార్' రజనీకాంత్. రజనీకాంత్‌కి చంద్రబాబు నాయుడు అంతే ఎంతో అభిమానం. ఎన్టీఆర్ అంటే ఎంతో గౌరవం. చంద్రబాబు నాయుడుకు వున్న చాలా తక్కువమంది మనసుకు దగ్గరైన మిత్రులలో రజనీకాంత్ ఒకరు. ప్రతి ఏడాది రజనీకాంత్ పుట్టినరోజుకు చంద్రబాబు తప్పనిసరిగా ఫోన్ చేసి శు భాకాంక్షలు తెలియజేస్తారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవం విజయవాడలో జరిగినప్పుడు రజనీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై చంద్రబాబుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న విషయం తెలిసింది. చంద్రబాబు నాయుడు మళ్ళీ అధికారంలోకి రావాలన్న ఆకాంక్షను ఆ సందర్భంలో రజనీకాంత్ వ్యక్తం చేశారు. అప్పుడు జగన్ కేబినెట్‌లో వున్న ఏపీ మంత్రులు రోజా, అంబటి రాంబాబు, కొడాలి నాని తదితరులు గ్రామసింహాల్లాగా మిగతా..2లో

# తెలుగు మీడియా ప్రపంచానికి ఆయన ఓ దార్శనికుడు..

- రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రధాని సందేశం అందించిన నిర్మలా సీతారామన్
- కుటుంబ సభ్యులకు సానుభూతి తెలపమని మోదీ తనను పంపించారన్న కేంద్రమంత్రి
- రామోజీరావు మరణం తెలుగువారికి తీరనిలోటు అన్న నిర్మలా సీతారామన్
- ఆరోగ్యం గురించి రెండ్రోజుల క్రితమే మోదీ ఆరా తీశారని వెల్లడి



హైదరాబాద్: ఈనాడు సంస్థల అధినేత, తెలుగు మీడియా మొఘల్ రామోజీరావు మృతి పట్ల పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు.

# ఛత్తీస్ గఢ్‌లో మరో ఎన్ కౌంటర్

మొదటి పేజి తరువాయి

సరిహద్దు ప్రాంతంలో శుక్రవారం భద్రతా సిబ్బంది చేపట్టిన నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. 2024 జనవరి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో భద్రతా దళాలతో జరిగిన వేర్వేరు ఎన్ కౌంటర్లలో 122 మంది నక్సలైట్లు చనిపోయారు. నారాయణపూర్, కొండగావ్, దంతెవాడ, బస్తర్ జిల్లాలకు చెందిన పోలీసు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ సిబ్బంది, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ 45వ బెటాలియన్ సిబ్బంది ఈ ఆపరేషన్ నిర్వహించారు.ఎదురుకాల్పుల అనంతరం ఘటనా స్థలం నుంచి యూనిఫాం ధరించిన ఐదుగురు నక్సలైట్ల మృతదేహాలతో పాటు కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్ గఢ్ సరిహద్దుకు సమీపంలోని భీమాంఖోజీలో నక్సల్స్ శిబిరాన్ని మహారాష్ట్ర పోలీసులు ఛేదించిన సమయంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా పెద్ద మొత్తంలో నక్సల్స్ వస్తువులు, సాహిత్యం, మందులు, సంచులు, వండిన భోజనం, నిత్యావసరాలు స్వాధీనం చేసుకున్నారు.భీమన్ ఖోజి ప్రాంతంలోని టిపగడ్, కసన్సూర్ దళాలు ఉన్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు అదనపు ఎస్పీ కుమార్ చింతా ఆధ్వర్యంలో సి60 పార్టీలు, సీఆర్పీఎఫ్ కి చెందిన మరో బృందం గాలింపు చర్యలు చేపట్టారని గడ్చిరోలి పోలీసు సూపరింటెండెంట్ నీలోత్ పాల్ తెలిపారు. సీ 60 కమాండోలు కొండపైకి రావడాన్ని చూసి మావోయిస్టులు దట్టమైన అడవుల్లోకి తప్పించుకున్నారు. అనంతరం గాలింపు చర్యలు చేపట్టామని గడ్చిరోలి పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు.మే 23న నారాయణపూర్-బీజాపూర్ అంతర్ జిల్లా సరిహద్దులోని అడవిలో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్ కౌంటర్ లో ఏడుగురు నక్సలైట్లు మరణించగా, మే 10న బీజాపూర్ జిల్లాలో 12 మంది హతమయ్యారు. కాగా, ఏప్రిల్ 30న నారాయణపూర్, కాంకేర్ జిల్లాల సరిహద్దులోని అడవిలో జరిగిన ఎన్ కౌంటర్ లో ముగ్గురు మహిళలతో సహా 10 మంది నక్సలైట్లు మరణించగా, ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లాలో జరిగిన మరో ఎన్ కౌంటర్ లో 29 మంది మరణించారు.

# నామినేటెడ్ ఛైర్మన్లు, డైరెక్టర్లు ఔట్...!

మొదటి పేజి తరువాయి

నీరభ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. వీరిలో పూనం మాలకొండయ్య, రేవు ముత్యాలరాజు, నారాయణ భరత్ గుప్తా ఉన్నారు. వీరిని జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశాల్లో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీగా నీరభ్ కుమార్ ప్రసాద్‌ను ఎంపిక చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు తర్వాత సొంత జట్టు ఎంపిక కోసం కసరత్తు చేసిన చంద్రబాబు నీరభ్ కుమార్ ప్రసాద్ వైపు మొగ్గు చూపారు. సిఎస్ రేసులో ఆర్పీ సిసోడియా, విజయానంద్ పేర్లు ప్రముఖంగా వినిపించినా చివరకు నీరభ్‌కుమార్‌ను అదృష్టం వరించింది. నీరభ్ కుమార్ ప్రసాద్‌ను ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జిఏడి పొలిటికల్ సెక్రటరీ సురేష్ కుమార్ శుక్రవారం జీవో నంబర్ 1034 జీవో జారీ చేశారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత నీరభ్‌కుమార్ ప్రసాద్ బుధవారం చంద్రబాబుతో భేటీ అయ్యారు. అదే రోజు సిఎస్ జవహర్ రెడ్డి సైతం మర్యాదపూర్వకంగా చంద్రబాబుతో భేటీ అయ్యారు. జవహర్ రెడ్డిని కొనసాగించే ఉద్దేశం లేదని స్పష్టం కావడంతో బుధవారం ఆయన జిఏడి కార్యదర్శికి సెలవుపై వెళుతున్నట్టు లేఖను పంపారు. దీంతో కొత్త సిఎస్ ఎంపికకు మార్గం సుగమం అయ్యింది.తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీరభ్ కుమార్ ప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. 1987 బ్యాచ్‌కు చెందిన నీరభ్.. గతంలో భూపరిపాలన ప్రధాన కమిషనర్ గా పనిచేశారు. ఆయన ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు.కొత్త సీఎస్‌గా పలువురి పేర్లు ప్రముఖంగా వినిపించినా చివరకు నీరభ్ వైపే మొగ్గు చూపారు. 1987 బ్యాచ్‌కు చెందిన నీరభ్‌కుమార్ ప్రసాద్ ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. సీఎస్‌గా ఆయన నియామకంపై శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుత సీఎస్ కె.ఎస్.జవహర్‌రెడ్డి గురువారం సెలవుపై వెళ్లారు. జవహర్ రెడ్డి జూన్ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో.. సీఎంఓ అధికారుల కూర్పుపై కసరత్తు కూడా మొదలైంది. సిఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బాధ్యతలను ముద్దాడ రవిచంద్ర చూడనున్నారు. మరో ఇద్దరు, ముగ్గురు అధికారులను కూడా సిఎంఓలో నియమించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ముగ్గురిని బదిలీ చేయటంతో%ి% రేపోమాపో కొత్త వారు సీఎంవోలోకి వచ్చే అవకాశం ఉంది.

# విభజనకు ముందు ఏపీ ఆర్థిక రాజధానిగా ఉండాలి..!!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రం, దేశ అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు. 2014లో ఏపీ ప్రజల మెజారిటీ అభిప్రాయానికి వ్యతిరేకంగా రాష్ట్రం రెండుగా విభజించబడిందని అన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు రావడానికి అనుకూలమైన పరిస్థితులను ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగాలను సృష్టించడమే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమికి బేషరతుగా మద్దతు ఇస్తామని అన్నారు. అందుకు బదులుగా ఏపీకి సంబంధించిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో కేంద్రం సహకారాలను కోరుతామని అన్నారు. కేంద్రం నుంచి తమకు పూర్తి మద్దతు కావాలని అన్నారు. పార్టీ ప్రయోజనాల కన్నా.. రాష్ట్ర ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యతన ఇస్తామని చెప్పారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రజనీకాంత్?

మొదటి పేజి తరువాయి

రజనీకాంత్ మీద విరుచుకుపడి ఇష్టమొచ్చినట్టు మాట్లాడారు. పాపం రజనీకాంత్ జగన్ గురించి ఎక్కడా ప్రస్తావించకపోయినా ఈ మూకలు ఆయన్ని తిట్టిపోశాయి. వీళ్ళందరికీ ఆయన ఆ తర్వాత ఒక కార్యక్రమంలో ఇన్‌డైరెక్ట్.గా పంచ్‌లు ఇచ్చారు.ఇదంతా అలా వుంచితే, ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం రజనీకాంత్‌కి ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్న అంశం. దాంతో ఆయన చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు అవుతారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. తెలుగుదేశం నాయకులు అందరూ రజనీకాంత్ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటున్నారు. అభిజ్ఞవర్గాల కథనం ప్రకారం, రజనీకాంత్ చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవానికి వస్తారని తెలుస్తోంది.

# లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ... సీడబ్ల్యూసీ తీర్మానం

ఢిల్లీ: లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీని ఎన్నుకునేందుకు సీడబ్ల్యూసీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ అంగీకరించే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో సీడబ్ల్యూసీ విస్తృత సమావేశం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మనీశ్ తివారీ, డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేతగా సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది.సీడబ్ల్యూసీ సమావేశం అనంతరం ఆ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉండాలని తామంతా కోరుకుంటున్నామన్నారు. ఇది వర్కింగ్ కమిటీ అభ్యర్థన అన్నారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ కృషిని కూడా సీడబ్ల్యూసీ కొనియాడినట్లు చెప్పారు.

## డెన్మార్క్ మహిళా ప్రధానిపై దాడిని ఖండించిన మోదీ




ఢిల్లీ: డెన్మార్క్ మహిళా ప్రధాని మెట్టే ఫ్రెడరిక్సన్ పై దాడి జరిగింది. డెన్మార్క్ రాజధాని కోపెన్ హేగెన్ నగరంలోని కుల్టోర్వెట్ స్క్వేర్ వద్ద ఓ దుండగుడు అకస్మాత్తుగా ప్రధాని మెట్టే ఫ్రెడరిక్సన్ పై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఫ్రెడరిక్సన్ దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ దాడి జరిగిన వెంటనే ప్రధానిని భద్రతా సిబ్బంది మరో ప్రాంతానికి తరలించారు. దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు డెన్మార్క్ ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ప్రధాని మెట్టే ఫ్రెడరిక్సన్ కు ఏమైనా గాయాలయ్యాయా అనే అంశంపై స్పష్టత లేదు. కాగా, ఈ దాడి ఘటనను భారత ప్రధాని నరేంద్ర మోదీ ఖండించారు. డెన్మార్క్ ప్రధాని మెట్టే ఫ్రెడరిక్సన్ పై దాడి తీవ్ర ఆందోళన కలిగించిందని వెల్లడించారు. ఇలాంటి దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోమని మోదీ స్పష్టం చేశారు. మిత్రురాలు మెట్టే ఫ్రెడరిక్సన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు ట్వీట్ చేశారు.

# తెలుగు మీడియా ప్రపంచానికి ఆయన ఓ దార్శనికుడు..

మొదటి పేజి తరువాయి



ఈ మేరకు రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) లో ఓ పోస్టు పెట్టారు. "ఈనాడు గ్రూప్, ఈటీవీ నెట్‌వర్క్, ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకులు రామోజీరావు మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కమ్యూనికేషన్ ప్రపంచానికి ప్రత్యేకంగా తెలుగు మీడియాకు ఆయన ఓ దార్శనికుడు. ఆయన గురించి నాకు బాగా తెలుసు. మంచి పరిచయం ఉంది. ఓసారి ఫిల్మ్‌సిటీకి నన్ను ఆహ్వానించారు. ఫిల్మ్‌సిటీ సందర్శన మధురానుభూతి నాకు ఇంకా గుర్తుంది. ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని దీదీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

రామోజీరావు కుటుంబ సభ్యులకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్... ప్రధాని మోదీ సందేశాన్ని అందించారు. మరణవార్త తెలిసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలపమని ప్రధాని తనను పంపించారన్నారు. ఆయన మరణం తెలుగువారికి తీరని లోటు అన్నారు. ఆయన ఆరోగ్యం గురించి ప్రధాని రెండు రోజుల క్రితం ఆరా తీసినట్లు చెప్పారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రధానికి తెలుసునన్నారు. మనందరికీ ఇదొక పెద్ద విషాదవార్త అన్నారు.

### ప్రమాణ స్వీకారం చేశాక వచ్చి రామోజీరావును కలుద్దామనుకున్నా: పవన్ కల్యాణ్

తాను ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వచ్చి రామోజీరావును కలవాలనుకున్నానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మీడియా దిగ్గజం రామోజీరావు పార్థివదేహానికి ఆయన నివాళులర్పించారు. శనివారం ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న జనసేనాని... రామోజీరావు పార్థివదేహం వద్ద పూలమాల ఉంచి నమస్కరించారు. జనసేనానితో పాటు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాత చినబాబు నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రామోజీరావు మరణవార్త దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకుని నిలబడి ప్రజలను చైతన్యవంతులను చేశారన్నారు. తెలుగు మీడియాలో పని చేస్తోన్న వేలాదిమంది జర్నలిస్టులు ఈనాడు జర్నలిజం స్కూల్ నుంచి వచ్చినవారే అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీని నిర్మించడం ద్వారా తెలుగు సినీ పరిశ్రమకు ఎంతో సేవ చేశారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, ఈనాడు సంస్థల ఉద్యోగులకు సానుభూతి తెలిపారు.

### చనిపోయే వరకు ఆయనకు ఒక్కటే కోరిక: చంద్రబాబు

హైదరాబాదులో రామోజీరావు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఒక యుగపురుషుడు, ఒక కారణజన్ముడు అయిన రామోజీరావు చనిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని తెలిపారు. "రామోజీరావు నాకు 40 ఏళ్లుగా తెలుసు. ఆయన అనునిత్యం సమాజ హితం కోసం పనిచేశారు. తెలుగు జాతి కోసం పాటుపడ్డారు. రామోజీరావు ఒక చిన్న గ్రామంలో సాధారణ కుటుంబంలో పుట్టి ఒక అసాధారణ వ్యక్తిగా ఎదిగారు. ఇవాళ ఆయన ఒక వ్యక్తి కాదు... వ్యవస్థ. మొదట మార్గదర్శి ప్రారంభించారు. ఆ తర్వాత ఈనాడు పత్రిక తీసుకువచ్చారు. రాష్ట్రంలోని చాలా ఇళ్లలో నిద్ర లేస్తూనే ఈనాడు పేపర్ చదివితే తప్ప బయటికొచ్చే పరిస్థితి ఉండదు. ఆ విధంగా ప్రజలను చైతన్యవంతులను, విజ్ఞానవంతులను చేయడానికి రామోజీరావు కృషి చేశారు. ఆయన నిత్య సాధకుడు. నేను మొదట్నించి చూశాను... ఆయన ఏ పని చేసినా కూడా ఎక్కడా రాజీ ధోరణి ఉండదు. నాలుగు దశాబ్దాలుగా ఆయనతో పరిచయం ఉన్నప్పటికీ, ఆయన ఎప్పుడూ ఒకటే చెప్పేవాడు. మీరు ఏం చెప్పినా నేను మాత్రం ధర్మం ప్రకారమే పనిచేస్తాను, నేను ఎల్లప్పుడూ ప్రజల పక్షమే అని స్పష్టం చెప్పిన వ్యక్తి రామోజీరావు. అంతేకాదు, చనిపోయే వరకు ఆయనకు ఒకటే కోరిక. నేను అనునిత్యం పనిచేస్తూ ఉండాలి... చివరి వరకు పనిచేయాలి... పనిచేస్తూనే చనిపోగలిగితే ఆనందంగా ఉంటుంది అని చెప్పేవారు. నేను బతికున్న చివరి క్షణం వరకు ప్రజల కోసం పనిచేయాలని పరితపించిన వ్యక్తి రామోజీరావు. ఇవాళ గమనిస్తే, ఆయన నిర్మించిన వ్యవస్థలు శాశ్వతం. ఈనాడు శాశ్వతం, ఈటీవీ శాశ్వతం... ఇవే కాకుండా చిత్ర పరిశ్రమకు కూడా ఎనలేని సేవలు అందించిన వ్యక్తి రామోజీరావు. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో రామోజీ ఫిలింసిటీని తీసుకువచ్చారు. నేను అనుకుని ఉంటే ఏదో ఒక వాణిజ్య సముదాయం కట్టుకుని ఉండొచ్చు, వ్యాపారాలు చేసుకోవచ్చు... కానీ నా వల్ల ఈ నగరానికి ప్రయోజనం కలగాలి, రాష్ట్రానికి ఆదాయం రావాలి, టూరిజం అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో రామోజీ ఫిలింసిటీ నిర్మించారు. తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా ఉండే వ్యక్తి రామోజీరావు. అటువంటి మహనీయుడ్ని ఇవాళ పోగొట్టుకున్నాం. అందుకు ఎంతో బాధగా ఉంది. ఏది ఏమైనా ఆయన అందించిన స్ఫూర్తి మిగిలుంది. నా జీవితంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. నాకు ఏదైనా క్లిష్టమైన సమస్య వస్తే ఆయనను సంప్రదించేవాడ్ని. ఆ సమస్య పట్ల ధైర్యం చెప్పేవారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన తన ధర్మాన్ని తాను నిర్వర్తించారు. ఆయన ధర్మం వైపే ఉంటారు... అందుకే రామోజీరావుపై ప్రజల్లో అచంచల విశ్వాసం ఉంది. తన జీవితంలో ఎనలేని విశ్వసనీయతను సంపాదించుకున్నారు. అలాంటి వ్యక్తిని పోగొట్టుకోవడం ఎంతో బాధాకరం. ఏదేమైనా ఆయన ఆశీస్సులు ఈ తెలుగుజాతికి ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఆయనను ఆరాధిస్తారు. రామోజీరావు చెప్పిన విషయాలన్నీ నా చెవుల్లో వినిపిస్తూనే ఉంటాయి. నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయడానికి రామోజీరావు అందించిన స్ఫూర్తితో ముందుకు పోతాం. ఈనాడు పాఠకులకు, ఈటీవీ ప్రేక్షకులకు, రామోజీరావు సంస్థల్లో పనిచేసే సిబ్బంది, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నాను. భగవంతుడు అందించే శక్తితో మళ్లీ రామోజీరావు వారసత్వాన్ని చిరస్థాయిగా కొనసాగిస్తారని ఆశిస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

### విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీరావు చిహ్నంగా నిలిచిపోతారు: కేటీఆర్

విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీరావు చిహ్నంగా చిరకాలం నిలిచారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలుగు పత్రికారంగం, ప్రసారమాధ్యమాల్లో ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకు వచ్చారన్నారు. తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం తపనపడేవారన్నారు. దేశం, రాష్ట్రం బాగుండాలని కోరుకునే వ్యక్తి రామోజీరావు అన్నారు. భవిష్యత్తు గొప్పగా ఎలా ఉండాలో కలిసినప్పుడల్లా చెప్పేవారన్నారు. ఆయన ఒక మొబైల్ ఎన్‌సైక్లోపీడియాలా మాట్లాడేవారని... ఆయన మరణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి తీరని లోటు అన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలు ఎప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయన్నారు.

### రామోజీరావు ఒక వ్యక్తి కాదు... శక్తిమంతమైన వ్యవస్థ: వెంకయ్య నాయుడు


రామోజీరావు ఒక వ్యక్తి కాదని... శక్తిమంతమైన వ్యవస్థ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఒక అఖండ జ్యోతి ఆరిపోయిందన్నారు. ఆయన స్వయంకృషితో కష్టపడి అన్ని రంగాల్లో విజయం సాధించారని పేర్కొన్నారు. ఒక ధ్రువతారలా నిరంతరం వెలుగుతూ ఉంటారన్నారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయనతో మాట్లాడటం వల్ల ఎంతో పరిపక్వత సాధించినట్లు చెప్పారు. ఆయన ఒక పోరాట యోధుడు... అనుకున్న విజయాలు సాధించారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### దుఃఖాన్ని కలిగించింది: బండారు దత్తాత్రేయ

రామోజీరావు మరణం తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని బండారు దత్తాత్రేయ అన్నారు. ఆయన గొప్ప వ్యక్తి మాత్రమే కాదు... శక్తి కూడా అన్నారు. ఆయన మితభాషి... సామాజిక మార్పునకు ఆయన చేసిన కృషి చాలా గొప్పదన్నారు. తెలుగు భాష, సాహిత్యాభివృద్ధికి ఈనాడు, ఈటీవీల ద్వారా ఎంతో కృషి చేశారన్నారు. పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాటుపడ్డారన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. తాను ఓ మంచి స్నేహితుడిని కోల్పోయానన్నారు.చ

# 12న ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి



ఇప్పటికే అక్కడ సభావేదిక ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. వేదిక నిర్మాణం కోసం ఇప్పటికే 12 లారీలలో సామగ్రిని తీసుకొచ్చారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే టీడీ జనార్దన్, టీడీపీ నేతలు సభా స్థలాన్ని పరిశీలించారు.వాస్తవానికి జూన్ 9న చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. అమరావతి వేదికగా కార్యక్రమం జరగాల్సి ఉంది. అయితే అదే రోజు ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం జరగనుండంతో చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం వెనక్కి వెళ్లింది. జూన్ 12న కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే ప్రధాని మోదీతో పాటు పలువురు ప్రముఖులకు ఆహ్వానం పంపినట్లు ప్రచారం జరుగుతోంది.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించినట్లు ప్రచారం జరుగుతోంది. విజయవాడ వేదికగా జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రావాలని వైఎస్ జగన్‌కు ఆహ్వానం వెళ్లినట్లు సమాచారం. కార్యక్రమానికి జగన్ హాజరవుతారా లేదా అని ఆసక్తి నెలకొంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


# బిగ్ అలర్ట్..!!

మొదటి పేజి తరువాయి



పవన్ కల్యాణ్ చారిత్రాత్మక విజయం సాధించారని గుర్తుచేశారు. అయితే, పవన్ ను ఈ తరహాలో అందరి సమక్షంలో మోదీ ప్రత్యేకంగా అభినందించటం పైన చర్చ మొదలైంది. చంద్రబాబు మద్దతు కీలకమని భావిస్తున్న సమయంలో మోదీ మార్క్ రాజకీయం ఏంటో..భవిష్యత్ లో తన లెక్కలు ఎలా ఉంటాయో మోదీ పరోక్షంగా స్పష్టం చేసారనే విశ్లేషణలు మొదలయ్యాయి. పవన్ తో కలిసి రాజకీయ ప్రయాణం పైన మోదీ తొలి నుంచి ఆసక్తితో ఉన్నారు. ఏపీలో భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై మోదీ స్పష్టతతో ఉన్నారని పార్టీ నేతల సమాచారం. దీంతో.. మోదీ తాజా వ్యాఖ్యలతో ఏపీలో ఆసక్తి కర చర్చకు అవకాశం ఏర్పడింది.

## హైదరాబాద్ వాసులకు రెయిన్ అలర్ట్.. భారీ వర్షాలు



హైదరాబాద్: ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి మెదక్ వరకు నైరుతి రుతుపవనాలు విస్తరించి ఉన్నాయని.. మరో నాలుగు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరించనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తనం, షియర్ జోన్ కారణంగా మరో 4 రోజులు రాష్టంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు(శుక్రవారం) ఖమ్మం నల్గొండ సూర్యాపేట రంగారెడ్డి వికారాబాద్ సంగారెడ్డి మెదక్ మహబూబ్‌నగర్ నాగర్ కర్నూల్ వనపర్తి నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. అన్ని జిల్లాల అధికారులకు ఐఎండీ..సూచనలు జారీ చేసింది. ఇప్పటికే హైదరాబాద్ తో పాటు పలు జిల్లాలకు కొనసాగుతున్న ఎల్లో అలెర్ట్ కొనసాగుతోంది. బలమైన ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని.. సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ కేంద్రం తెలిపింది.

## భద్రాద్రి రామయ్య దర్శనం కొరకు పాదయాత్రగ కొనసాగిన భక్తులు



అన్నపురెడ్డిపల్లి **(గౌతమ్ న్యూస్ ):** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోగల శనివారం అబ్బుగూడెం గ్రామం నుండి సుమారు 20 మంది భక్తులు భద్రాచలం భద్రాద్రి రామయ్య ను దర్శించుకునేందుకు జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ కాళ్ల నడకతో బయలుదేరిన భక్తులు ఈ కార్యక్రమంలో మిద్దె బేబీ, మిద్దె పుష్పావతి, మిద్దె లక్ష్మి, కల్లెం ధనలక్ష్మి, చీపు రమణ, కల్లెం అనసూర్య, గుడిమెట్ల దీప్తి, గుడిమెట్ల సమ్మక్క, గుడిమెట్ల ధనలక్ష్మి, కొనకాల బూదెమ్మ, తలగాని పద్మ,ఓరుగంటి వరలక్ష్మి, కల్లెం సుజాత, ఇతంశెట్టి నరసామని, గుడిమెట్ల ఐశ్వర్య, గుడిమెట్ల హర్ష, గుడిమెట్ల ఉదయ్, మోటపోతుల చంద్ర, మిద్దె కృష్ణకుమారి,

## ఎంపీగా రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గెలుపొందిన సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు





అన్నపురెడ్డిపల్లి **(గౌతమ్ న్యూస్ ):** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోగల అబ్బుగూడెం గ్రామంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మన ప్రశ్నించే గొంతుక మన తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా శనివారం అబ్బుగూడెం గ్రామంలో ర్యాలీ డీజే చప్పులతో భారీగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరకాల లక్ష్మారెడ్డి, చెరుకూరు రవి, పార్స వెంకటి, వనమా గాంధీ, తుమ్మూరు రామిరెడ్డి, కల్లెం చెన్నారావు, నరసింహారావు, మిద్దె సీతారాములు, గుడిమెట్ల శ్రీను, సేవా తిరుపతిరావు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులుగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ రావు మృతికి లాయర్స్ యూనియన్ నివాళి

### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : ఈనాడు అధినేత రామోజీ రావు మృతికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తన ప్రగాఢ సంతపాన్ని వ్యక్తం చేసింది. ఏ.ఐ.ఎల్.యూ. తరపున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ యాభై సంవత్సరాల క్రితం విశాఖపట్నంలో ఒక స్థానిక చిన్న పత్రికగా ప్రారంభం అయిన ఈనాడు, నాలుగేళ్ల వ్యవధిలోనే హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం కేంద్రాల నుంచి వెలువడి, లక్ష సర్క్యులేషన్ గలిగిన పత్రికగా అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. వాడుక భాషలో వార్తలు ముద్రించడం, తాజా వార్తలు తెల్లారేలోపు పాఠకులకు చేర్చడం, వ్యక్తుల పేర్ల ముందు వెనుక అనవసరమైన గౌరవాలను తొలగించడం ఈనాడు ప్రారంభిస్తే, ఆ తరువాత అది జర్నలిజం యొక్క విధానంగా మారిపోయిందని మక్కడ్ అన్నారు. ఈనాడు తొలి రోజుల్లో వామపక్ష మేధావులను, రచయితలను రామోజీరావు ఈనాడులో రిక్రూట్ చేసుకున్నారని, అభ్యుదయ భావాలతో పాఠకులను ఆకట్టుకుని పత్రికను అనతికాలంలోనే శరవేగంతో అభివృద్ధి చేసే వ్యూహంలో రామోజీరావు సఫలీకృతిలయ్యారని రమేష్ కుమార్ మక్కడ్ కొనియాడారు. జర్నలిజం స్కూలు స్థాపించి మేలు రకం జర్నలిస్టులను తయారు చేయటంలో, జరనిస్టుల్లో నైతిక ప్రమాణాలను అభివృద్ధి చేయటంలో రామోజీ రావు కృషి చేశారని ఆయన ప్రశంసించారు. కొన్ని మినహాయింపులున్నప్పటికీ తెలుగు జర్నలిజానికి రామోజీరావు సేవలు ప్రశంసనీయమని ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సంతాపం తెలిపిన వారిలో ఏ.ఐ.ఎల్.యూ. కేంద్ర కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కటికం పుల్లయ్య, కిలారు పురుషోత్తమ రావు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎన్డిఏ కూటమి విజయోత్సవ సంబరాలు




నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నూతన ప్రభుత్వాన్ని కోరుకుంది.. 2024 ఎన్నికలలో ప్రజలు బ్రహ్మాండమైనటువంటి తీర్పును ఇవ్వడం జరిగింది. అయితే ప్రతి నియోజకవర్గంలో కూడా కూటమి అభ్యర్థులు బ్రహ్మాండమైనటువంటి మెజారిటీలతో గెలవడం జరిగింది, కాగా వీటన్నిటికీ



కారణమైనటువంటి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురంలో 70 వేలకు పైచిలుకు ఓట్లతో మెజారిటీ సాధించటం అలాగే కూటమి 164 సీట్లలో విజయకేతనం ఎగరవేయడం చాలా శుభ పరిణామం. అయితే ఈ కూటమి కి ఇంతటి అపూర్వ విజయాన్ని అందించిన, మరియు కీలకపాత్ర వహించిన జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు,వీర మహిళలదే. ఈ విజయమని అన్నారు. కాగా పిఠాపురంలో మన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గెలుపును పురస్కరించుకొని, అదేవిధంగా నందిగామ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య 27 వేల పైచిలుకు ఓట్లతో గెలిపించిన జన సైనికులను అభినందిస్తూ, జనసేన నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి, స్థానిక గీత మందిర్ రోడ్ లో ఉన్నటువంటి, జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో భారీ కేక్ ని కట్ చేసి బాణసంచ కాల్చి విజయోత్సవ సంబరాలను జరుపుకోవడం జరిగింది. అక్కడికి వచ్చిన వాళ్ళలో వైసిపి పార్టీ నాయకులు చేసిన అన్యాయం గురించి మాట్లాడిన ఒక పెద్దాయనతో మనకి మంచి రోజులు వచ్చాయి అనీ, మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా జనసేన పార్టీ తరపున నేను అండగా ఉంటానని చెప్పారు, ఈ కార్యక్రమాల్లో భారీగా హాజరైన పవన్ కళ్యాణ్ అభిమానులు, మరియు జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు మరియు వీర మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేరు గొప్ప తీరు దిబ్బ !!

## రెండో బాంబే గా వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్ !!

### రైల్వే స్టేషన్ లో ఆగని రైళ్లు!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** భారతదేశానికి స్వాతంత్రం రాకముందు వనపర్తి జిల్లాలోని మదనాపురం ఒకనాటి గ్రామం నేడు మండల కేంద్రంగా రూపాంతరం చెందింది, 1947 కంటే ముందే ఇక్కడ వ్యవసాయం మార్కెట్ యార్డ్ తో పాటు పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్, టెలిఫోన్ ట్రంకు కాల్ ఆనాడు ఇక్కడ ఎంతో ప్రసిద్ధిగాంచాయి, కానీ రాను రాను రాజు గుర్రం గాడిది అన్నట్లు మదనపూర్ మండల కేంద్రం అయినప్పటికీ రెండో బొంబాయి గా పిలువబడే మదనపూర్ రైల్వే స్టేషన్ ప్రయాణికులకు శాపంగా మారింది, మదనాపురం రైల్వే స్టేషన్ లో కేవలం ఇంటర్ సిటీ, వెంకటాద్రి, గుంటూరు, తుంగభద్ర, కర్నూల్ టు కాచిగూడ రైలు మాత్రమే ఇక్కడ ఆగుతున్నాయని మిగతా అనేక రైళ్లు వనపర్తి రోడ్డు మదనాపురం రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేయకపోవడం పట్ల ప్రయాణికులు ఈ ప్రాంతం నుంచి హైదరాబాద్,




బెంగుళూరు, తిరుపతి గుంటూరు, చెన్నై తదితర ప్రాంతాలకు వ్యాపారస్తులు ప్రయాణికులు ఈ రైల్వే స్టేషన్ నుంచి వెళ్లలేకపోతున్నారు, ఒకనాడు ఎంతో చరిత్ర గల ఈ వనపర్తి రోడ్డు మదనపురం రైల్వే స్టేషన్ పేరు గొప్ప తీరు దిబ్బ అనే చందంగా తయారయింది, ఇప్పటికైనా ఇక్కడ నిలవడం లేదని సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ కర్ణాటక క్రాంతి, లక్నో ఎక్స్ ప్రెస్, కోర్బా, గోరఖ్ పూర్, అమరావతి రైళ్లు ఆగకుండా పోతున్నాయని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు, వ్యాపార పరంగా ఇతర రాష్ట్రాల దేశానికి స్వాతంత్రం రాకముందు ఏకైక వ్యవసాయ మార్కెట్ ఈ ప్రాంతంలో



ఎంతో ప్రసిద్ధిగా పేరుపొందింది, వ్యాపారస్తులు తమ తమ వ్యాపారాల కోసం మదనాపూర్ మండల కేంద్రానికి వచ్చేవారు కానీ ప్రస్తుతం ఈ రైల్వే స్టేషన్ల అరకొర వసతుల మధ్య కొట్టుమిట్టాడుతుంది, ముఖ్యంగా ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేస్టేషన్లో త్రాగడానికి మంచినీళ్లు కూడా లేకపోవడం ఉన్న నీలు కూడా పురుగులు దుమ్ము దూళి తో పాటు ఫ్లోరైడ్ త్రాగునీరు సరఫరా చేస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వీటితోపాటు మహిళలకు మూత్రశాలలు,మరుగుదొడ్లు, ఉన్నప్పటికీ అవి ప్రయాణికులకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా ఉన్నాయని ప్రయాణికులు ఆరోపించారు, అంతేకాక ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేస్టేషన్లో ఉన్న వెయిటింగ్ హాల్ కూడా వికలాంగులకు అందుబాటులో లేక అస్త కష్టాలకు గురవుతున్నారు, నిత్యం రద్దీగా



ఉండే ఈ రైల్వేస్టేషన్లో ప్రయానికులు రైళ్ల కోసం వేచి చూడడానికి కుర్చీలు కూడా లేకపోవడం బాధాకరమని పలువురు అంటున్నారు, మహబూబ్నగర్ నుంచి డోన్ వరకు యక్షన్ రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అనేక లోకల్ రైళ్లను రద్దు చేశారు, దీనివల్ల ప్రయాణికులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు, రైల్వే శాఖ చేపడుతున్న నాలుగు లైన్ల ఎక్స్టెన్షన్ రైల్వే లైన్ నిర్మాణం పనుల్లో ఇండ్లు భూములు నష్టపోయిన బాధితులకు భూ సేకరణ కింద నష్టపరిహారం చెల్లించాలని వివిధ గ్రామాల ప్రజలు రైతులు డిమాండ్ చేస్తున్నారు, అంతేకాక రైల్వే స్టేషన్లో సీసీ కెమెరాలు కూడా లేకపోవడంతో దొంగల బెడద మహిళలకు రక్షణ కరువైందని ఇప్పటికైనా రైల్వే శాఖ మదనపూర్ వనపర్తి రోడ్డు స్టేషన్ ఆదరణీకరించి ప్రయాణికులకు అన్ని రకాల వసతులతో పాటు అన్ని రకాల రైళ్లను ఇక్కడ ఆగేవిధంగా కృషి చేయాలని ఇటీవల మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిన డీకే అరుణ ఈ రైల్వే స్టేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్ని రకాల రైళ్లు మదనాపూర్ వనపర్తి రోడ్డు స్టేషన్లో ఆగేవిధంగా కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు వ్యాపారస్తులు ప్రయాణికులు కోరుతున్నారు,



### కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే రైల్వే శాఖ నష్టాలు

కేంద్రంలో భారతీయ జనతా పార్టీ గత పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నప్పటికీ రైల్వే శాఖ పట్ల నిమ్మకు నీరు వచ్చినట్లు వ్యవహరించి కోట్ల రూపాయల ఆదాయం వచ్చే రైల్వే శాఖను నిర్వీర్యం చేస్తుందని వనపర్తి పట్టణానికి చెందిన వ్యాపారస్తుడు హోటల్ వెంకన్న విమర్శించారు, స్వాతంత్రం రాకముందు వనపర్తి జిల్లా సమీపంలో వనపర్తి రోడ్డు పేరు మీద మదనాపురం గ్రామంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు మదనపూర్ రైల్వే స్టేషన్లో రైలు ఆగకుండా పోతున్నాయని అంతేకాక రైల్వే స్టేషన్లో మహిళలకు కనీసం మరుగుదొడ్లు మూత్రశాలలు కూడా లేవని వీటితోపాటు అనేక సమస్యలు ఉన్నాయని ఆయన అన్నారు, కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎంపీగా గెలుపొందిన డీకే అరుణ మదనపు రైల్వే స్టేషన్ సుందరవణంగా మరో బొంబాయి గా తీర్చిదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు,

### రైలు ప్రయాణం అందరికీ అందాలి

వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి రోడ్డు రైల్వే స్టేషన్ మదనాపురం గ్రామంలో అన్ని విధాల రైళ్లను ఆపాలని మదనపూర్ గ్రామానికి చెందిన సీనియర్ సిటిజం గుబ్బ శ్రీనివాస్ శెట్టి తన అభిప్రాయం వ్యక్తం చేశారు, రైల్వే శాఖ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగ పాలవుతున్నాయి కేంద్ర ప్రభుత్వం కూడా నష్టాల బాటలో పయనించే అవకాశాలు ఉన్నాయని రైల్వే శాఖలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మదనపూర్ రైల్వే స్టేషన్లో ప్రతి రైలు ఆగే విధంగా ఇటీవల బీజేపీ పార్టీ నుంచి మహబూబ్నగర్ ఎంపీగా గెలుపొందిన డీకే అరుణ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ రైల్వేస్టేషన్ బాధలు కష్టాలు తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు,

## మందకృష్ణ కు ఢిల్లీ నుంచి పిలుపు

### ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ అధినేత.... దళిత రిజర్వేషన్లు అమలు అయ్యేనా!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 27 సంవత్సరాల కాలం క్రితం దళితుల వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 1994లో



ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 20 మంది యువకులతో ఏర్పడిన ఉద్యమం రాను రాను దేశ రాజకీయాల లో కీలక ఘట్టంగా మారింది, మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వెనుకబడ్డ ఎస్సీలకు జనాభా దామాషా ప్రకారం ఏబిసిడి వర్గీకరణ జరగాలని ఎన్నో సంవత్సరాల ఉద్యమాలు చేపడుతున్నప్పటికీ కేంద్రంలో రాష్ట్రంలో



గత పాలక ప్రభుత్వాలు దళితులను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలిపెట్టారని ఇలాంటి నేపథ్యంలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎంఆర్పిఎస్ ఉద్యమ నాయకుడు దళిత బాంధవుడు మందకృష్ణ మాదిగ కేంద్రంలో భారతీయ జనతా పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పార్లమెంటు ఎన్నికల్లో యావత్తు తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ జాతి ని జాగృతం చేసి బిజెపి పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేశారు, తమ దళిత బిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ఆయన ఎన్నో సంవత్సరాల నుంచి ఆమరణ నిరాహార దీక్షతోపాటు ధర్నాలు రాస్తారోకోలు దిబ్బందాలు ఒంటి అనేక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించారు, జనాభాలో 70% జనాభా గలిగిన మాదిగలకు ఉప కులాలలో 10 శాతం రిజర్వేషన్ మాత్రమే అమరవుతుందని 30% ఉన్న మాలలకు రిజర్వేషన్లు 90% రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, ఉద్దేశంతో మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని జీర్ణించుకోలేక ఆయన ఉద్యమ బాట పట్టారు ఆయన ఉద్యమానికి డోలు దెబ్బ, చాకిరేవు దెబ్బ, తుడుం దెబ్బ, మొదలైన పేర్లతో దండోరా ఉద్యమానికి స్ఫూర్తినిచ్చాయి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఉద్యమ సంస్థ గా రాను రాను మానవ హక్కుల దండోర గా ఎమ్మార్పీఎస్ గుర్తింపు పొందింది పది ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కే చంద్రశేఖర రావు పది సంవత్సరాల పార్టీ రాష్ట్రాన్ని పరిపాలించినప్పటికీ మాదిగల న్యాయమైన కోరికలు డిమాండ్లను పరిష్కరించడంలో అప్పటి ముఖ్యమంత్రులు దళితుల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా చట్టసభలో రిజర్వేషన్ల బిల్లు పెట్టకుండా కుంటి సాకులు చెప్పి కాలయాపన గడిపారు, మాదిగల సమస్యల తోపాటు మందకృష్ణ మాదిగ చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు, వికలాంగుల సమస్యలు హక్కులపై అనేక పోరాటాలు నిర్వహించారు, ఇలాంటి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు దళిత దండోరా ఉద్యమ నాయకులు మందకృష్ణ మాదిగ ను బిజెపి కేంద్ర పెద్దలు ఈ నెల 9 వ తేదీన ఢిల్లీలో ముచ్చటగా మూడవ సారి భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపడతున్న నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా మంద కృష్ణ మాదిగ కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆయన ఈ రోజు ఉదయం వరంగల్ నుండి రైలు మార్గం ద్వారా ఢిల్లీకి వెళ్లారు రేపు సాయంత్రం ఢిల్లీలో నరేంద్ర మోడీ గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటున్నారు మంద కృష్ణ మాదిగ తన ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించి మాదిగల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్న కాబోయే ప్రధాని నరేంద్ర మోడీ కి దళిత దండోరా నాయకులు శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మందకృష్ణ నాయకత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల బలోపేతం చేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని అందులో భాగంగానే ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగ ఢిల్లీకి బయలుదేరడం జరిగిందని దళిత మేధావులు అంటున్నారు, ఏది ఏమైనాపటికి సుదీర్ఘ కాలం పాటు మాదిగ జాతి పడిన కష్టాలు ఇబ్బందులు ఏబిసిడి వర్గీకరణ వంటి అంశాలు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కాబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించే అవకాశాలు కనిపిస్తున్నాయి, దీంతో మందకృష్ణ ఉద్యమకానికి ఫలితం దక్కిందని చెప్పవచ్చు

## జల్లి నివాళులు అర్పిస్తూ.. సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు మెట్పల్లి కాంగ్రెస్ నాయకులు.

మెట్టుపల్లి**(గౌతమ్ న్యూస్ ):** ఈనాడు అధినేత రామోజీరావు మృతి పట్ల కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లు విచారం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనలో తమ సంతాపం వెలిబుచ్చారు. ఈ మేరకు మెట్పల్లి పట్టణ పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలు జల్లి నివాళులు అర్పిస్తూ.. సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం హనుమాన్లు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రామోజీరావు తీవ్ర అస్వస్థతకు గురై నానక్ గూడా లోని ఒక హాస్పిటల్లో వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిస్ శ్వాస విడిచారని అన్నారు. వ్యాపార దిగ్గజంగా పేరు పొందిన ఆయన ఈనాడు సంస్థలు, మార్గదర్శి చిట్ ఫండ్స్ వంటి

## రామోజీరావు చిత్రపటానికి పూలు



అనేక వ్యాపారాలు నెలకొల్పి ఎంతోమంది కి ఉపాధి కల్పించారని అన్నారు. అంతే కాకుండా రామోజీ ఫిలిం సిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్ సినీ పరిశ్రమ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, న్యాయవాది రజక్, రెహమాన్ యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు పెంట ప్రణయ్ జెబిఎం జిల్లా ప్రెసిడెంట్ కాసావర్తి వంశీ యూత్ కాంగ్రెస్ నాయకులు నాయిని గంగాధర్, కటకం పాపేష్, పాలేపు కిరణ్, బర్ర సాయికుమార్, ఇరగ దిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మానుకోట కేంద్రంలో మార్వాడీ ఐక్యత ర్యాలీ





మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మహేష్ నవమీ సందర్భంగా మార్వాడి యువమంచ్, సఖి మండలి ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక మహేశ్వరి భవన్ నుండి మార్వాడి ఇవ్వమంటు సభ్యులు సఖి మహిళామణి సభ్యులు అందరూ కూడా సాంప్రదాయకరమైన దుస్తులు ధరించి నెహ్రూ సెంటర్ మీదుగా మహేష్ నామస్మరణ చేసుకుంటు దేవాలయం చేరుకుని మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో మార్వాడీల ఆరాధ్య దైవం మహేష్ నవమి సందర్భంగా గత కొద్ది రోజుల నుండి వివిధ రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు అందులో భాగంగా క్రికెట్ నిర్వహించామని శనివారం శాడివాకే ధన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్త్రీ యొక్క ప్రాముఖ్యత వారు తెలియజేశారు. ఆదివారం రోజున స్థానిక మహేశ్వరి భవన్లో మహేష్ నవమి సందర్భంగా పురస్కరించుకుని రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో ముఖ్య అతిథిగా మాజీ సర్పంచి సుధ అర్జున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్వాది యువమంచ్ సభ్యులు శివ రతన్ కాలంత్రి, శ్యామ్ సుందర్ లోయ, పుణ్ణం చంద్, సూర్యప్రకాష్ లోయ, దాము జవార్, గోపాల్ మాలని, వేణు లోయ, పద్మ కలంత్రి, రాజ్ కుమారి లోయ, అరుణ జావార్, సునీత మల్పని, ఆర్తి గిల్డ, మంగళ లోయ తదితరులు పాల్గొన్నారు.

## కోయ గూడెం ఉపరితల గని నందు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం



టేకులపల్లి (గౌతమ్ న్యూస్ ): కార్పొరేట్ జిఎం సేఫ్టీ గురవయ్య గారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈరోజు కోయాగుడెం ఉపరితల గని నందు ఈ రోజు ఉద్యోగులకు భద్రత పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాటల్ ఫ్రీ జూన్ అవగాహన లో భాగంగా కోయగూడెం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ప్రతీ సంవత్సరం జూన్ నెలలో ఒక ఫాటల్ ఏక్సిడెంట్ జరుగుతుండేది. గత సంవత్సరం జూన్ లో సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలతో ఎటువంటి ప్రమాదాలు లేని జూన్ నెల ను సాధించగలిగాము. అలాగే ఈ సంవత్సరం కూడా ఎటువంటి ప్రమాదాలు లేని జూన్ నెల సాధించాలని ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే నా రక్షణ నా బాధ్యత మరియు నా రక్షణ నా కుటుంబ రక్షణ అని నినాదం చేస్తూ ప్రతి కార్మికుడు డిస్ట్రిబ్యూషన్ అయిన తర్వాత పది రక్షణ సూత్రాలను తప్పక గుర్తు చేసుకోవాలని తాను చేసే పని పై పూర్తి అవగాహన ఉండాలని యస్ఓపి లను చదివి అవగాహన చేసుకోవాలని,సరియైన రక్షణ పరికరములను,రక్షణతో కూడిన పని విధానములను పాటించాలని ఉద్యోగులు అందరు కూడా రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి సంతోషంగా ఉండాలని రక్షనే ప్రతి వ్యక్తికి జీవన విధానం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ రాజు, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘ సూర్యనారాయణ రాజు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొనారు.

## చింత కింది బిక్షపతి కాలు ఫ్యాక్టర్ కావడంతో హాస్పిటల్ ఖర్చు నిమిత్తం 10000 /- ఆర్థిక సాయం చేసిన ప్రముఖ సంఘ సేవకులు

### శివంపేట్ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్ ): శివంపేట్ మండల కేంద్రంలోని చింత కింది బిక్షపతి కాలు ఫ్యాక్చర్ కావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట్ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు అలాగే జడ్పిటిసి మాట్లాడుతూ వారి కుటుంబాన్ని ఎల్లవేళలా ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీనరసయ్య వార్డు సభ్యులు వంజరి కొండల్ బసంపల్లి పోచ గౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాసంపల్లి రామా గౌడ్ చింతకింది రాజు వంశి పి ఎం జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రామోజీరావు మృతికి సంతాపం తెలిపిన నందిగామ మీడియా మిత్రులు




నందిగామ (గౌతమ్ న్యూస్ ): ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు మరణం పట్ల నందిగామ మీడియా మిత్రులు సంతాపం ప్రకటించారు. రామోజీరావు పలు రంగాల్లో వ్యాపారవేత్తగా, మీడియా సంస్థల వ్యవస్థాపకుడిగా అందించిన సేవలను నందిగామ విలేఖరులు స్మరించుకున్నరు తెలుగు సమాజానికి రామోజీరావు మృతి తీరనిలోటని, ప్రజా పక్షపాతిగా, జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతతో పనిచేసిన రామోజీ నేటి తరానికి మార్గదర్శి అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నానన్నారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు నందిగామ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గాంధీ సెంటర్లో రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## తెలుగు ప్రజల చిరునవ్వు రామోజీ రావు కి ఫిలిం సిటీలో నివాళులు అర్పించిన

### సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): హైదారాబాద్: ఈరోజు రామోజీ ఫిల్మ్ సిటీలో రామోజీ రావు గారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి మీడియా పాయింట్ వద్ద తెలుగుప్రజల ఆత్మీయ బంధువు రామోజీ రావు,అని 1974 లో విశాఖలో ఈనాడు పత్రిక తో ప్రారంభమై, టెలివిజన్, చిత్రపరిశ్రమ, సితార విక్లీ,మార్గదర్శిని చిట్ ఫండ్, ఈటీవీ పేరుతో ప్రజల ముఖంలో చిరునవ్వులు పుయించి, లక్షల మందికి ఉపాధి కల్పించి ఎన్నో మైలురాళ్లను దాటిన ఆయనక ఇవే మా ఘనమైన నివాళులు అంటూ సంతాపం తెలియజేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లావెంకటరెడ్డి ఉన్నారు వారితో పాటు నివాళులర్పించిన వారిలో రత్నాకర్, సత్యం, పల్లె నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహబూబాబాద్ న్యాయ విజ్ఞాన సదస్సు వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

### రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన - సెషన్స్ కోర్టు న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పసుపులేటి చంద్రశేఖరప్రసాద్




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా న్యాయ స్థానంలో శనివారం జరిగినటువంటి జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పసుపులేటి చంద్ర శేఖర్ ప్రసాద్ పాల్గొని లోక్ అదాలత్ కు హాజరు అయ్యిన వివిధ కేసుల కక్షిదారులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. కేసుల పరిష్కారానికి రాజీ మార్గమే సరైనదని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ ను ఆదాలత్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వివిధ కేసుల్లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచిం చారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడ గలిగే క్రిమినల్, సివిల్ భూ-తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, భార్య - భర్తల గొడవలు, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల వారి అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. కక్షిదారులు తమ న్యాయవాదులతో నేరుగా కోర్టులో హాజరై తమ కేసులను పరిష్కరించుకోవాలని, జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన కేసుల్లో మొత్తం పెండింగ్ కేసులను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా జాతీయ లోక్-అదాలత్ బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, సూపరిండెండెంట్ అమరేందర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, వివిధ కేసుల్లోని నిందితులుగా పరిష్కార కోసం వచ్చిన కక్షిదారులలో ఒక జంటకు వారి ఇరువురు అంగీకారంతో విడాకులు మంజూరు చేశారు, ఈ కార్యక్రమంలో కాక్షిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలి

### - కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600/- రూపాయలు ఇవ్వాలి

### - జూన్10న ఉపాధి హామీ రక్షణకై రాష్ట్ర సదస్సు ను జయప్రదం చెయ్యండి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు



కొండాపూర్ (గౌతమ్ న్యూస్ ): ఉపాధి హామీ రక్షణకై జూన్10 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యసాయ కార్మిక సంఘం జిల్ల ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు పిలుపునిచ్చారు.శనివారం కొండాపూర్ మండలం సి హెచ్ కొనాపూర్ గ్రామాలలో రాష్ట్ర సదస్సు కరపత్రాలు విడుదల చేసి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ ఉపాధి హామీ రక్షణకై జరిగే రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిథులుగా గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క.రాజ్యసభ సభ్యులు (ఎంపీ) శివదాసన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ గారు,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జి. నాగయ్య,ఆర్. వెంకటరములు హాజరవుతారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాల పోరాట ఫలితంగా పార్లమెంటులో యూపీఏ 1 ప్రభుత్వానికి వామపక్షాల మద్దతు ఇవ్వడం ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 100 రోజుల పని గ్యారెంటీ చేస్తూ చట్టం చేయడం జరిగిందన్నారు.దీనిని తెచ్చి న ఘనత వామపక్షాలది, వ్యవసాయ కార్మిక సంఘాలదని అన్నారు. మన రాష్ట్రంలో 54 లక్షల జాబ్ కార్డులలో కోటి 20 లక్షలహామీని పటిష్టంగా అమలు చేయడం కోసం పేర్లు నమోదు చేసుకున్నారని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో రెండున్నర లక్షల జాబు కార్డుల లో 4.50 లక్షల మంది కూలీలు పేర్లు నమోదు చేసుకున్నారని, డిమాండ్ కు అనుగుణంగా కూలీలందరికి పనికల్పించడం లేదుఅన్నారు.ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని,ఉపాధి పని చేస్తున్న కూలీలకు కనీసం రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ ఫలితం రావడంలేదని,ఫీల్డ్ అసిస్టెంట్లను రెగ్యులరై జేషన్ చేయాలని కోరారు. మండుటెండలో పనిచేసిన రోజు కూలి 180/- రూపాయల లోపు పడుతుందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు,మంచినీరు మొదలగు సౌకర్యాలు అందుబాటులో లేవనిఅన్నరు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని విమర్శించారు.ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు సరి అయిన వేతనాలు రాకపోవడం దారుణం అని అన్నారు.ఉపాధి పని ప్రదేశాలలో టెంట్లు, మంచినీరు సౌకర్యాలు ఉండాలని చట్టంలో చెబుతున్న అవి అమలు జరగకపోవడం అన్యాయమని అన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600/- రూపాయలు ఇవ్వాలని, ప్రతి కూలీకి పనిముట్లు పలుగు,పారా పదునుకు ప్రత్యేక నిధి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ రాష్ట్ర సదస్సు కు ఉపాధి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈజీఎస్ సిబ్బంది మెట్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడికి అబ్బాస్ మంగలి సత్తయ్య సామెల్ ఆంజనేయులు. శ్రీశైలం నీటి లక్ష్మయ్య ఉపాధి ఉపాధి కూలీలు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య విద్యార్థులను చెర్పించండి

### బడిబాట ర్యాలీ లో కంబాలపల్లి,గరిమెళ్ళ పాఠశాలల ఉపాధ్యాయుల పిలుపు

బయ్యారం(గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బడిబాట లోబాగం గా




గురిరిమెళ్ళ లో జెడ్పిఎస్ఎస్ కంబాలపల్లి పాఠశాల, గురిమెళ్ళ ప్రాధమిక పాఠశాల అధ్వర్యము లో శనివారం బడిబాట ర్యాలీ తీయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రధానో ఉపాధ్యాయలు విష్ణువర్ధన్ మాట్లాడుతూ మా ప్రభుత్వ పాఠశాలలో నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం ద్వారా ప్రగతిని అంచనా వేస్తూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ప్రైవేటు పాఠశాలల్లో లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన,విహారయాత్రలు, ప్రజ్ఞాపాటవ పోటీలకు ఒత్తిడి లేని శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించి, మీ పిల్లల విద్యా అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు తోడ్పడగలరని, ప్రభుత్వ పాఠశాల లో విద్యా గొప్పతనం మరియు విద్యార్థుల కు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు విద్యార్థుల కు డిజి తరగతుల ద్వారా విద్యాబోధన జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ పాఠశాల ప్రధానోపాద్యులు ఎన్. ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆర్.శ్రీధర్ రెడ్డి, టి.రమేష్,బి.సక్రు, లలిత , గ్రామస్తులు భద్రయ్య, నర్సింహారావు, రామన్న, వెంకటమ్మ లు పాల్గొన్నారు.

## వాహనాలను దొంగిలించే ముఠాను పట్టుకున్న వన్ టౌన్ సిఐ కరుణాకర్, పోలీస్ సిబ్బంది

### మూడు ఆటోలు,ఒక కారు మరియు ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్ ): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో వాహన తనిఖీల నిర్వహణలో భాగంగా అన్ని వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తుండగా ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడంతో అందులో ఉన్నవారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని సిఐ కరుణాకర్ తెలిపారు.కారులో ఉన్న ఏడుగురు వ్యక్తులను విచారించగా వీరు దొంగతనాలు చేస్తుంటారని తేలింది.ఈ ముఠాలో వి.ఎం బంజరు,పెనుబల్లికి చెందిన గోపి,శ్రీను అను వ్యక్తులు విద్యానగర్ కాలనీ,చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు.వి.ఎం బంజరకు చెందిన ముత్తారావు,శివరాం,కొటయ్య,గద్దల శివ,లక్మణరావులతో ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం పాల్వంచ,కొత్తగూడెంలో ఇళ్ల ముందు ఉన్న ఆటోలను,బైకులను, %శ్రీ%కార్లను దొంగిలించి అమ్ముకుని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారు.ఇలా కొత్తగూడెంకు చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చి పట్టుబడినట్లు తెలిపారు.వీళ్ళు అందరూ కార్లలో తిరుగుతూ దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని అన్నారు.వీరందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ నకు తరలించినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.పట్టుబడిన వీరివద్ద నుండి ఒక కారు,మూడు ఆటోలు,ఒక బైకును స్వాదీనం చేసుకోవడమైనదని వెల్లడించారు.

## పాత్రికేయుల ఆధ్వర్యంలో రంగాచార్యుల విగ్రహానికి నివాళి



చిన్న గూడూరు (గౌతమ్ న్యూస్ ): మండల కేంద్రంలోని శనివారం దాశరధి రంగాచార్య తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమానికి చిన్న గూడూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాడి పెల్లి శ్రీను హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో తన రచనల ద్వారా నిజాం సర్కార్ చేస్తున్న ఆరాచక చర్యలపై తన పదునైన రచనలతో తెలంగాణ సమాజాన్ని మేల్కొనప చేసిన అక్షర యోధుడు దాశరధి అని అన్నారు. సంస్కృతంలో ఉన్న ఉపనిషత్తులను, వేదాలను తెలుగులో అనువదింపజేసిన అక్షర యోధుడు రంగాచార్యని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గంధసిరి శ్రీ పాల్, గుర్రం నరేష్, జింక శేఖర్, డిష్ శ్రీను, వస్తున్నాది విజయ్, సాంబయ్య, గండి ప్రవీణ్, అనంతగిరి నాగన్న, సీనియర్ జర్నలిస్ట్, కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్ ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న ఈనాడు విలేఖరి గంధసిరి శ్రీ పాల్




చిన్న గూడూరు (గౌతమ్ న్యూస్ ): రామోజీ ఫిలిం సిటీ, ఈనాడు సంస్థల అధిపతి రామోజీరావు



అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో మండల కేంద్రంలో స్థానిక దాశరధి విగ్ర ప్రాంగణంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఈనాడు విలేఖరి శ్రీ పాల్ మాట్లాడుతూ తెలుగు జర్నలిజానికి సరికొత్త వన్నె తెచ్చి , జర్నలిజానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి అని కీర్తించారు. ఆయన స్థాపించిన సంస్థలలో వేలాది మంది ఉపాధి పొందుతున్న విషయాన్ని గుర్తుకు తెచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ మండల అధ్యక్షులు గాడి పెల్లి శ్రీనివాస్, అనంతగిరి నాగన్న, డిష్ శ్రీను, గుర్రం నరేష్ విజయ్ , శేఖర్, సాంబయ్య, ప్రవీణ్, సినియర్ జర్నలిస్టు,కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

# మెక్సికో పీఠంపై మహిళ!

(విశ్లేషణ)

అపారమైన వనరులున్నా ఏనాడూ కంటి నిండా కునుకు లేని మెక్సికో ప్రజానీకం అధ్యక్ష ఎన్నికల్లో వరసగా రెండోసారి సైతం వామపక్ష మొరెనా పార్టీకి పట్టంగట్టారు. ఆరుపదుల వయసుగల యూదు మహిళ క్లాడియా షీన్‌బామ్‌ను అధ్యక్ష పీఠానికి ఎన్నుకున్నారు. రెండు శతాబ్దాల రిపబ్లిక్ చరిత్రలో మహిళ దేశాధినేత కావటం ఇదే ప్రథమం. జనాభాలో యూదులు అత్యల్ప సంఖ్యాకులు కావటం గమనించదగ్గది. వచ్చే అక్టోబర్‌లో ఆమె పదవీబాధ్యతలు చేపడతారు. ఆకలి,నిరుద్యోగం, డ్రగ్స్ విజృంభణ, వ్యక్తుల అదృశ్యం... ఒకటి కాదు, మెక్సికోను సవాలక్ష సమస్యలు పీడిస్తున్నాయి. అంతటా నిరాశా నిస్పృహలు అలుముకున్న తరుణంలో అంతవరకూవున్న రెండు పార్టీల వ్యవస్థను బద్దలుకొడుతూ మొరెనా పార్టీ రంగంలోకొచ్చింది. 2018లో ఆరేళ్లకాలానికి అధ్యక్షుడైన ఆండ్రెస్ మ్యాన్యువల్ లొపెజ్ అబ్రడార్ (ఆమ్లో) ఆశించిన స్థాయిలో పాలించకపోయినా శాంతిభద్రతలను కాస్త అదుపు చేయగలిగారు. అదే సమయంలో సంక్షేమపథకాలు అందించటం, మౌలిక సదుపాయాలు పెంచటం మొరెనా పార్టీని రెండోసారి అందలం ఎక్కించింది. అలాగని అంతా సవ్యంగా ఉందని కాదు. ఏడాదికి సగటున 30,000 హత్యలు జరగటం, అందులో 90 శాతం మిస్టరీగా మిగిలిపోవటం మెక్సికో ప్రత్యేకత. ఈ హత్యల్లో డ్రగ్స్ మాఫియాల వాటాతోపాటు, వాటిని అదుపు చేసే సాకుతో పారా మిలిటరీ దళాలు సాగించే నరమేధమూ ఉంటుంది. మారుమూల పల్లెల్లో ఏదో ఒకచోట హఠాత్తుగా ఖననం చేసిన శవాల గుట్టలు లేదా మాదకద్రవ్యాల డంప్‌లు బయటపడతాయి. అమెరికాకు చాటుగా వలసదారుల తరలింపు మరో పెద్ద వ్యాపారం. మూడునెలలక్రితం అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొండ ప్రాంత ఆవాసాలపై మాదకద్రవ్య ముఠాలు డ్రోన్లతో బాంబుల వర్షం కురిపించి వందలాది పౌరులను హతమార్చటంతోపాటు ఇళ్లను దహనం చేశారు. గ్రామస్థులు తమ సమాచారం పారా మిలిటరీ దళాలకు చేరేస్తున్నారన్నది వారి అనుమానం. ఈ అధ్యక్ష ఎన్నిక సందర్భంగా దాదాపు డజనుమంది అభ్యర్థుల్ని మాదకద్రవ్యాల ముఠా కాల్చిచంపింది. ఇన్ని సమస్యలతో సతమతమయ్యే దేశానికి అధ్యక్షురాలు కావటం నిజానికి కత్తి మీద సామే. చిత్రమేమంటే అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ఆమె శాంతిభద్రతల అదుపు కోసం ఏం చేస్తానన్నది చెప్పలేదు. కానీ మెక్సికో నగర మేయర్‌గా పనిచేసిన అనుభవం ఆమెకు అక్కరకొస్తుందన్న ఆశ జనానికి ఉంది. నగరాన్ని సీసీ కెమెరాలతో నింపడం, నేరాలు తరచూ జరిగే ప్రాంతాల్లో నిరంతరం పోలీసు బలగాలను మోహరించటం వంటివి హత్యలను గణనీయంగా తగ్గించాయని గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఈ సంఖ్య వాస్తవాలను ప్రతిబింబించటం లేదన్నది విపక్షాల ఆరోపణ. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన 1968 నాటి విద్యార్థి ఉద్యమంతో సహా అనేక సామాజికోద్యమాల్లో పాల్గొన్న యూదు కుటుంబంలో జన్మించటం వల్ల అటు రాజకీయాలపైనా, ఇటు పర్యావరణంపైనా ఆమెకు ఆది నుంచీ ఆసక్తి. అందుకే ఆ రంగంలో ఆమె పీహెచ్‌డీ చేయటంతోపాటు క్యాలిఫోర్నియా యూనివర్సిటీలో తన అధ్యయనాన్ని కొనసాగించి నైపుణ్యానికి పదును పెట్టుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినందుకు 2007లో నోబెల్ పురస్కారాన్ని గెల్చుకున్న శాస్త్రవేత్తల బృందంలో క్లాడియా ఒకరు. 2018లో తెరపైకొచ్చిన మొరెనా పార్టీ ఆమెను సహజంగానే ఆకర్షించింది. వెంటనే మెక్సికో మేయర్ పదవి కూడా వరించింది. ఆ పదవికి మహిళ ఎన్నిక కావటం కూడా అదే ప్రథమం. 31 రాష్ట్రాలూ, 13 కోట్ల జనాభాగల దేశంలో నేరాలను అరికట్టడం మెక్సికో నగరాన్ని దారికి తెచ్చినంత సులభం కాదు. చాలా రాష్ట్రాల్లో మాదకద్రవ్య ముఠాలు వాహన సముదాయాల్లో ఏకే-47 తుపాకులతో సంచరించటం, పోలీసులు సమాచారం అందుకుని వచ్చేలోపే హత్యాకాండ ముగించి నిష్క్రమించటం తరచు కనబడే దృశ్యాలు. తల్లిదండ్రుల ఆలనా పాలనాలేని పిల్లల్ని, యువతను చేరదీస్తామని వారిలో అమాయకంగా కనబడేవారికి ప్రాధాన్యమిచ్చి ఏళ్లతరబడి ఆయుధ శిక్షణ ఇచ్చి మాదకద్రవ్యాల పంపిణీకీ హత్యలకూ వినియోగిస్తామని మాదకద్రవ్య ముఠా నాయకుడొకరు చెప్పాడు. ఆ కోణంలో దృష్టి సారించి పాఠశాల విద్య నుంచే స్కాలర్‌షిప్‌లిచ్చే పథకాన్ని ఆమ్లో అమలుచేశారు. కానీ పెద్దగా ఫలించలేదు. ఇవన్నీ అంతర్గత సమస్యలు. పొరుగునున్న అమెరికాతో అనేక పేచీలున్నాయి. ఆ దేశంలో ట్రంప్ తిరిగి అధికారంలోకి రాబోతున్నారన్న కథనాలు మెక్సికోకు ఇబ్బందిగానే ఉన్నాయి. ఆ దేశంనుంచి వలసలను అరికట్టడానికీ, మాదకద్రవ్యాలను కట్టడి చేయటానికీ సరిహద్దుల్లో గోడ నిర్మిస్తానని గతంలో ట్రంప్ ప్రకటించి పని మొదలెట్టినా బైడెన్ వచ్చాక ఆగిపోయింది. మరోపక్క లాటిన్ అమెరికా దేశాల్లో అమెరికాతో వాణిజ్యం నెరపే దేశాల్లో మెక్సికోయే నంబర్ వన్. అందువల్ల ఆ దేశాన్ని అంత సులభంగా అమెరికా వదులుకోలేదు. పైగా మెక్సికో పరిశ్రమల్లో ఉత్పత్తయ్యే కార్ల విడిభాగాల వల్లే అమెరికాలోని డెట్రాయిట్‌లో కార్ల పరిశ్రమలు సజావుగా సాగుతున్నాయి. మెక్సికో పవన విద్యుత్‌తోనే అమెరికా తయారీరంగ పరిశ్రమలు లక్షలమంది అమెరికన్లకు ఉపాధినిస్తున్నాయి. హృద్రోగులకు వాడే పేస్‌మేకర్లు మొదలుకొని పండ్లు, కూరగాయలు, ఆహారధాన్యాల వరకూ చాలా భాగం మెక్సికో నుంచి రావాల్సిందే. అందుకే ఇరుదేశాల వాణిజ్యమూ నిరుడు 80 వేల కోట్ల డాలర్ల వరకూ సాగింది. కనుక నేరస్థముఠాలను అరికట్టి శాంతిభద్రతలు తీసుకురాగలిగితే మెక్సికో సుసంపన్న దేశాల్లో ఒకటై నిలుస్తుంది. క్లాడియా ఆ పని చేయగలరా అన్నదే పెద్ద ప్రశ్న.

# ప్రపంచ చరిత్రలోనే.. 'అతిపెద్ద ప్రజాస్వామ్య పండగ'

82 రోజుల సుదీర్ఘ ప్రక్రియలో ప్రశాంతంగా ఎన్నికలు ప్రపంచమంతా నివ్వెరపోయి వీక్షించిన గొప్ప క్రతువు

96.88 కోట్ల ఓటర్లతో అలరారుతున్న భారత్

ఈయూ, ఉత్తర అమెరికా దేశాల ఉమ్మడి జనాభాకంటే అధికం

ఢిల్లీ: ఎన్నికలు... పౌరులు తమ ఆకాంక్షలను నెరవేర్చే వారికి పట్టం కట్టడానికి ప్రజాస్వామ్య దేశాల్లో అనుసరించే ఉన్నతమైన ప్రక్రియ. ఈ క్రతువులో ఏమాత్రం పారదర్శకత లోపించినా వారి స్వేచ్ఛకు భంగం కలుగుతుంది. దేశ ప్రగతికీ అవరోధంగా మారుతుంది. ప్రపంచంలోనే అత్యధికంగా 142 కోట్ల జనాభా, భిన్న భౌగోళిక, వాతావరణ పరిస్థితులున్న భారత్‌లో ఎన్నికలంటే ఆషామాషీ వ్యవహారం కాదు. ఇక్కడున్న 96.88 కోట్ల ఓటర్ల సంఖ్య... ఐరోపా సమాఖ్య(44.8 కోట్లు), అమెరికా(33.63 కోట్లు), మెక్సికో(12.75 కోట్లు), కెనడా(3.89 కోట్లు)ల ఉమ్మడి జనాభా(95.07 కోట్లు) కన్నా ఎక్కువ. మొత్తంగా భూగోళం పైనున్న 12% జనాభాను ఎన్నికల ప్రక్రియలోకి తీసుకెళ్లడానికి భారత ఎన్నికల సంఘం ఎంతో శ్రమించింది.

అన్ని దేశాలకు మార్గదర్శి...

భారత ఎన్నికల సంఘం 1952 నుంచి 2024 వరకు లోక్‌సభకు 18 సార్లు, దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలకు 404 సార్లు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల ఎంపిక కోసం 16 సార్లు ఎన్నికలు నిర్వహించింది. ఈసారి నిర్వహించిన ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుంచి ఫలితాలు ఇవ్వనున్న జూన్ 4 వరకు మొత్తం 82 రోజులు పట్టింది. దేశ ఎన్నికల చరిత్రలో ఎక్కువ రోజులు సాగిన రెండో అతిపెద్ద ప్రక్రియ ఇది. అంతకుముందు తొలి సార్వత్రిక ఎన్నికలకు నాలుగు నెలలు పట్టింది.

ఒక్కరినీ వదిలేయవద్దు

దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలనే సంకల్పంతో "ఏ ఒక్క ఓటరునూ వదిలేయవద్దు" అనే నినాదంతో ఎన్నికల సంఘం శ్రమించింది. ప్రతి రెండు కి.మీ.లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసింది. "మీ వద్దకు మేమే వస్తాం" అనే మరో నినాదంతో... హిమాలయ పర్వతసానువుల్లోకి, థార్ ఎడారిలోని కుగ్రామాల చెంతకు, ఈశాన్య పర్వత ప్రాంతాల్లోకి, బంగాళాఖాతంలోని అండమాన్ నికోబార్ దీవుల్లోకి, దక్షిణ భారతంలోని దట్టమైన అడవుల్లోకి సైతం ఎన్నో ప్రయాసలు పడుతూ ఈవీఎంలను భుజాన వేసుకుని చేరుకున్న సిబ్బంది పోలింగ్ నిర్వహించారు.



ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్‌లోని తషిగాంగ్‌లో 15,256 అడుగుల ఎత్తులో ఉన్న ప్రపంచంలోనే అతి ఎత్తయిన ప్రాంతంలోని పోలింగ్ స్టేషన్‌కు, ఒకే ఓటరున్న అరుణాచల్‌ప్రదేశ్‌లోని మాలోగాం గ్రామానికి, పులుల అభయారణ్యమున్న గుజరాత్‌లోని గిర్ అడవుల్లోకి, మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలోని మారుమూల పల్లెకు సైతం వెళ్లారు. ఇందుకు బస్సులు, పడవలు, ఒంటెలు, గుర్రాలు, రైళ్లు, హెలికాప్టర్లను వినియోగించారు.

ఇవీ కళ్లు చెదిరే అంకెలు

ఎన్నికలు జరిగిన లోక్‌సభ స్థానాలు: 543 (ఒకటి ఏకగ్రీవం), పోటీ చేసిన మొత్తం అభ్యర్థులు: 8,360, ఎన్నికల సంఘం వద్ద నమోదైన ఓటర్లు: 96.88 కోట్లు,, వీరిలో మహిళలు 47.10 కోట్లు, పురుషులు 49.70 కోట్లు, తొలిసారి నమోదు చేసుకున్నవారు 1.8 కోట్లు,, వీరిలో మహిళలు 85 లక్షలు, పురుషులు 95 లక్షలు, 20-29 ఏళ్ల వయసులో ఉన్న ఓటర్లు 19.47 కోట్లు, 85 అంతకంటే ఎక్కువ వయసున్న ఓటర్లు: 82 లక్షలు, వందేళ్లు దాటిన వారు: 2.18 లక్షలు, ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు: 10.50 లక్షలు, విధుల్లో పాల్గొన్న ఎన్నికల సిబ్బంది, రక్షణ సిబ్బంది: 1.50 కోట్లు, దేశవ్యాప్తంగా నియమించిన ఎన్నికల పరిశీలకులు: 2,100, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తేదీ: 16-03-24, పోలింగ్ జరిగిన దశలు: 7బ్బంది, రక్షణ సిబ్బంది: 1.50 కోట్లు, దేశవ్యాప్తంగా నియమించిన ఎన్నికల పరిశీలకులు: 2,100, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తేదీ: 16-03-24, తొలిదశ పోలింగ్ తేదీ: ఏప్రిల్ 19, చివరి దశ పోలింగ్ తేదీ: జూన్ 1,, ఎన్నికల ఫలితాలు వచ్చింది: జూన్ 4, వాడిన ఈవీఎంల సంఖ్య: 55 లక్షలు, రవాణాకు ఉపయోగించిన వాహనాలు: 4 లక్షలు, ఓటర్లకు సాయపడటానికి, ఎన్నికల్లో అక్రమాలపై ఫిర్యాదు చేయడానికి ఈసీ ఉపయోగించిన యాప్‌ల సంఖ్య: 27, ఓటేసిన వారు: 62.20 కోట్లు ,

# మూడంచెల భద్రత.. 5 కంపెనీల కేంద్ర బలగాలు.. మోదీ ప్రమాణ స్వీకారానికి పకడ్బందీ ఏర్పాట్లు



దిల్లీ: భారత ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్రపతి భవన్ వేదికగా ఈనెల 9న ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 'సార్క్ ' దేశాల ప్రతినిధులను దీనికి ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే దేశ రాజధాని దిల్లీలో పకడ్బందీ భద్రత ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. బహుళ అంచెల భద్రతకు 5 కంపెనీల పారామిలిటరీ దళాలు, ఎన్‌ఎస్‌జీ కమాండోలు, డ్రోన్లు, స్నైపర్‌లను రంగంలోకి దించనున్నట్లు దిల్లీ పోలీసులు వెల్లడించారు.

నిర్దేశిత మార్గాల ఏర్పాటు..


బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్, నేపాల్, మారిషస్, సీషెల్స్ తదితర దేశాలకు చెందిన అగ్రనేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో వారు బస చేసే ఐటీసీ మౌర్య, లీలా, తాజ్, ఒబెరాయ్ వంటి ప్రముఖ హోటళ్లను ఇప్పటికే భద్రత పరిధిలోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. హోటళ్ల నుంచి వేదిక వద్దకు చేరుకునేందుకు, తిరిగి వెళ్లేందుకు నిర్దేశిత మార్గాలు ఏర్పాటుచేయనున్నట్లు చెప్పారు. ఎన్‌ఎస్‌జీ, దిల్లీ పోలీస్ విభాగంలోని కమాండోలను రాష్ట్రపతి భవన్ పరిసరాల్లో, ఇతర కీలక ప్రాంతాల్లో మోహరించనున్నారు.

2500 మంది పోలీసులతో..

"రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో ప్రాంగణం లోపల, వెలుపల మూడంచెల భద్రత ఉంటుంది. దిల్లీ పోలీసులు, పారామిలిటరీ సిబ్బంది, రాష్ట్రపతి భవన్ అంతర్గత భద్రత సిబ్బంది ఈ బాధ్యతలు నిర్వర్తిస్తారు. 2500 మంది పోలీసులు, అయిదు కంపెనీల పారామిలిటరీ బలగాలు, దిల్లీ సాయుధ పోలీసు (డీఏపీ) జవాన్లు విధుల్లో ఉంటారు" అని ఓ సీనియర్ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. ప్రముఖులు రాకపోకలు సాగించే మార్గాల్లో సాయుధ సిబ్బంది, స్నైపర్లు, డ్రోన్లతో నిఘా ఉంచనున్నట్లు చెప్పారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాం : మోదీ

దిల్లీ మధ్య ప్రాంతానికి వెళ్లే రహదారులను ఆదివారం మూసివేసే అవకాశం ఉందని ఓ అధికారి తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపులు ఉండొచ్చని చెప్పారు. శనివారం నుంచే దేశ రాజధాని సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి విజయంతో.. మోదీ మరోసారి ప్రధాని కానున్నారు. భారత్‌కు చెందిన 'నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ'తోపాటు హిందూ మహాసముద్ర ప్రాంతంలో కీలకంగా భావించే ద్వీప దేశాలను దృష్టిలోఉంచుకుని విదేశీ అతిథుల జాబితాను రూపొందించినట్లు సమాచారం.




# ఈటీవీ.. మీటీవీ.. అంటూ బుల్లితెరపై అద్భుతాలు సృష్టించిన రామోజీ!

హైదరాబాద్: ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ చెరుకూరి రామోజీరావు (88) కన్నుమూశారు. జీవితాంతం ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించిన ఆయన.. 'ఈనాడు' దినపత్రిక ద్వారా వేలమంది పాత్రికేయులను తయారు చేశారు. టీవీ రంగం ద్వారా వేలాది నూతన నటీనటులను బుల్లితెరకు పరిచయం చేశారు. టీవీ ప్రపంచంలో రామోజీరావుది చెరగని ముద్ర. ఈటీవీ.. మీటీవీ.. అంటూ అద్భుతాలు సృష్టించిన వ్యక్తి ఆయన. 1995 ఆగస్టులో తెలుగు ప్రేక్షకుల కోసం ఈటీవీని ప్రారంభించారు. తక్కువ సమయంలోనే జాతీయ స్థాయి నెట్‌వర్క్‌గా ఈటీవీ విస్తరించింది. ప్రతిక్షణం ప్రపంచ వీక్షణం పేరిట 13 భాషల్లో వార్తలు అందించారు. తెలుగు రాష్ట్రాల కోసం ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఛానళ్లు ప్రారంభించారు. విశ్వసనీయ వార్తా ఛానళ్లుగా ఈటీవీ న్యూస్ ఛానళ్లను తీర్చిదిద్దారు.

**బుల్లితెరపై ఒక ట్రెండ్ సెట్ చేసిన వ్యక్తి..**

వినోద రంగాల్లోనూ తెలుగువారిని ఈటీవీ ఛానళ్లు అలరించాయి. ఈటీవీ ప్లస్, ఈటీవీ సినిమా, ఈటీవీ అభిరుచి, ఈటీవీ లైఫ్, ఈటీవీ బాలభారత్ ఛానళ్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆలోచనల సమాహారంగా పేరొందిన ఆయన.. బుల్లితెరపై ఒక ట్రెండ్ సెట్ చేశారు. ఈటీవీ వినోదాత్మక, విజ్ఞానదాయక కార్యక్రమాలు ఆబాలగోపాలాన్ని అలరించాయి. రామోజీ ఆలోచనల నుంచి పుట్టిందే 'పాడుతా తీయగా' కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రేక్షకులపై సుమధుర సంగీత జల్లు కురిపించారు. వందల మంది గాయనీ గాయకులను సంగీత ప్రపంచానికి పరిచయం చేశారు. ఎంతో మంది మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకొచ్చారు. ఎందరో సామాన్యులు రామోజీ ప్రోత్సాహంతో వినోద




ప్రపంచంలో రాణించారు. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా వివిధ భాషల్లో 87 సినిమాలు నిర్మించారు. ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్ ద్వారా ఎంతో మంది నటులు పరిచయం అయ్యారు. తారలుగా ఎదిగిన ఎంతో మంది ఇవాళ అగ్రశ్రేణి నటులుగా ఉన్నారు. భారతీయ చలనచిత్ర రంగాన్ని నూతన శిఖరాలకు చేర్చిన గొప్ప వ్యక్తి రామోజీ.

పపంచానికి తెలుగు రుచుల పరిచయం..

తెలుగువారి వంటకాల రుచులను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి రామోజీరావు. 1980 ఫిబ్రవరిలో ప్రియా ఫుడ్స్‌ను ఆయన ప్రారంభించారు. ప్రియా పచ్చళ్లు, స్నాక్స్ వినియోగదారుల మనసును దోచుకున్నాయి. అత్యున్నతమైన నాణ్యతతో వందల రకాల ఉత్పత్తులను ప్రియా ఫుడ్స్ ద్వారా తీసుకొచ్చారు. ఆహార ఉత్పత్తుల రంగంలో ప్రియా ఫుడ్స్‌కు అనేక రాష్ట్ర, జాతీయ పురస్కారాలు లభించాయి.

# జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిన ఈసీ




ఢిల్లీ : దేశంలో లోక్‌సభ ఎన్నికలు, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పర్వం ముగియడంతో కేంద్ర ఎన్నికల సంఘం.. జమ్మూకశ్మీలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను ఈసీ ఇప్పటికే అధికారకంగా ప్రారంభించింది. ఈ క్రమంలో రిజిస్టర్ లేని పార్టీలు గుర్తుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, వాటిని స్వీకరించి ఆమోదించేందుకు ఈసీ నిర్ణయించినట్లు సెక్రటరీ జయదేబ్ లాహిరి ఓ ప్రకటనలో తెలిపారు. కాగా జమ్మూలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను ఈసీ ప్రారంభించనుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఇటీవల చెప్పిన సంగతి తెలిసిందే.. ఇక 2014లో జమ్మూ కాశ్మీర్‌లో చివరిసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో జేపీ, పీడీపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ముఫ్తీ మహ్మద్ సయిాద్ సీఎం అయ్యారు. 2016లో ముఖ్యమంత్రి ముఫ్తీ మహ్మద్ సయిాద్ మరణానంతరం ఆయన కుమార్తె మెహబూబా ముఫ్తీ సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 జూన్ 18న బీజేపీ మద్దతు ఉపసంహరించుకోవడంతో మెహబూబా ముఫ్తీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో రాష్ట్రపతి పాలన విధించారు. 2019 ఆగష్టు 5న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370, ఆర్టికల్ 35%ూ%ని రద్దు చేశారు. అనంతరం ఆగస్టు 5, 2019న జమ్మూకశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించారు. ఈ కేంద్రపాలిత ప్రాంతం లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలో ఉంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్‌లో 58.58 శాతం ఓటింగ్ నమోదైంది, కశ్మీర్ లోయలోని లోక్‌సభ స్థానాల్లో 51.05 శాతం ఓటర్లు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు., ఇది దాదాపు నాలుగు దశాబ్దాలలో అత్యధికం.

# తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ ఫలితాలలపై ఖర్గే సంలచన కామెంట్స్




ఢిల్లీ: పార్టీ పవర్‌లో ఉన్న హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లో ఆశించిన మేర సీట్లు రాకపోవడంపై కాంగ్రెస్ నేషనల్ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం(జూన్8) ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశంలో ఆయన ఈ మేరకు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ‘అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కాంగ్రెస్ సరైన ఫలితాలు సాధించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మంచి ఫలితాలు లోక్‌సభ ఎన్నికల్లో కొనసాగలేదు. పార్టీ సామర్థ్యానికి, అంచనాలకు తగినట్లు రాణించలేదు. ఇలాంటి రాష్ట్రాలపై త్వరలోనే ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తాం. అర్జెంటుగా వీటిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది. సాంప్రదాయంగా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండే రాష్ట్రాల్లో ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీల్లేదు. ఎన్నికల్లో ఇండియా కూటమి మంచి ఫలితాలు సాధించింది. ఇండియా కూటమి భవిష్యత్తులో కొనసాగాలి. ఎన్నికల ప్రచారంలో లేవనెత్తిన అంశాలను పార్లమెంటులో ప్రస్తావించాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకం నిలబెట్టుకోవాలి. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. గత పదేళ్ల పాలనను ప్రజలు తిరస్కరించారు. భారత్ జోడో యాత్ర వల్ల కాంగ్రెస్ పార్టీ ఓట్లు, సీట్లు పెరిగాయి’అని ఖర్గే అన్నారు.

# ‘అన్నామలై’కు మంత్రి పదవి దక్కేనా?



చైన్నె: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైకు కేంద్రంలో మంత్రి పదవి దక్కేనా అన్న చర్చ ఊపందుకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తమిళనాడులో పార్టీ బలోపేతానికి అన్నామలై కీలక పాత్రనే పోషించారు. గతంలో 3 శాతం మేరకు ఉన్న బీజేపీ ఓటు బ్యాంక్‌ను తాజా ఎన్నికల ద్వారా 11 శాతానికి చేర్చారు. ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలో తమిళనాడులో బలమైన కూటమి ఏర్పాటు చేశారు. అయితే, డీఎంకే కూటమి హవా ముందు అందరూ ఓటమి పాలయ్యారు. ఓడినా తమిళనాడులో తమ బలం పెరిగిందన్న ధీమా బీజేపీ వర్గాల్లో నెలకొంది. ఇదే విషయాన్ని శుక్రవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ సైతం ప్రకటించారు. తమిళనాడులో బలం పెరిగిందని, రాబోయే రోజుల్లో పాగా వేస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. ఈ బలోపేతంలో అన్నామలై పనితీరు ప్రధాన కారణం అన్న విషయాన్ని ఇప్పటికే బీజేపీ అధిష్టానం గుర్తించింది. ఈదృష్ట్యా, కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వంలో ఆయనకు మంత్రి పదవి దక్కేనా? అని ఆయన మద్దతుదారులు ఎదురు చూస్తున్నారు. 2019 ఎన్నికల సమయంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఎల్ మురుగన్‌కు కొత్త ప్రభుత్వంలో కేంద్ర సహాయ మంత్రి పదవిని అప్పగించారు. ఇదే తరహాలో ప్రస్తుతం పార్టీ బలోపేతానికి వీరోచితంగా శ్రమించిన, శ్రమిస్తున్న అన్నామలైకు కేంద్రంలో గుర్తింపు కల్పించేలా మంత్రి పదవి కేటాయించేనా అన్న చర్చ ఊపందుకుంది. అదే సమయంలో రాష్ట్రంలో అన్నామలై వ్యాఖ్యల తీరుతోనే అన్నాడీఎంకేకు దూరమయ్యామని, కలిసి కట్టుగా పోటీచేసి ఉంటే కనీస స్థానాలలో విజయకేతనం ఎగుర వేసి ఉంటామని పలువురు బీజేపీ నేతలు అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తుండటం గమనార్హం.

# ఎన్డీయే మిత్రపక్షాల తీర్మానం అందజేత.. ప్రభుత్వ ఏర్పాటుకు మోదీని ఆహ్వానించిన రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ, సాక్షి: కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆహ్వానించారు. శుక్రవారం సాయంత్రం ఎన్డీయే పక్ష నేత నరేంద్ర మోదీ, భాగస్వామ్య పక్ష నేతలు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. రాష్ట్రపతి ముర్మును కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరారు. భాగస్వామ్య పక్షాల నేతలు వెంటరాగా.. మోదీ రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు. తమ కూటమికి మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు, కొత్తగా ఎంపికైన మొత్తం ఎంపీల జాబితాను రాష్ట్రపతికి అందజేశారాయన. ఆ వెంటనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా రాష్టపతి ముర్మును మోదీని ఆహ్వానించారు. ఎన్డీయే పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నికైన నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని కావటం ఇప్పటికే ఖరారైంది. ఆదివారం సాయంత్రం మోదీ ప్రధానిగా కర్తవ్యపథ్‌లో ప్రమాణం చేయనున్నారు. ఎన్డీయే కూటమిలోని పార్టీల ఎంపీలు ఇవాళ ఎన్డీయే పక్ష నేతగా నరేంద్ర మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలువగా.. సొంతంగా మ్యాజిక్ ఫిగర్ 272 సీట్లను దాటలేకపోయింది. దీంతో బీజేపీ కూటమిలోని మిత్ర పక్షాల మద్దతు మరోసారి కేంద్రంలో ప్రభుత్వం కొలుదీరనుంది. మరోవైపు.. కేంద్ర మంత్రి పదవులపై నిన్న ఎన్డీయే భాగస్వామ్య పక్షాల మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. అయితే రాష్ట్రపతిని కలిసిన అనంతరం ఎన్డీయే నేతలు మరోసారి భేటీ అయ్యే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో జరగబోయే భేటీకి మిత్రపక్షాల నేతలంతా హాజరుకానున్నారు. ఇప్పటికే అమిత్ షా, అజిత్ పవార్‌లు నడ్డా నివాసానికి చేరుకున్నారు. మంత్రి వర్గ కూర్పుపై ఈ భేటీలో ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# స్టాక్ మార్కెట్ కుంభకోణంలో మోదీ, షా

## రిటైల్ ఇన్వెస్టర్లకు రూ.30 లక్షల కోట్ల నష్టం

## ఎన్నికల సమయంలో పెట్టుబడి సలహాలు ఎందుకిచ్చారు?

## బీజేపీకి మెజార్టీ రాదని తెలిసినా షేర్లు కొనాలని ఎందుకు సూచించారు?

## 200 నుంచి 220 సీట్లు వస్తాయని నిఘా సంస్థలు చెప్పడం నిజం కాదా?

## తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాల వెనుక గుట్టు ఏమిటి?

## బీజేపీకీ, విదేశీ ఇన్వెస్టర్లకు మధ్య సంబంధం ఏమిటి?

## జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలి

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ




న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌కుంభకోణంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా భాగస్వాములయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాలంటూ వారిచ్చిన సలహాలు నమ్మి రిటైల్ ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్లు పోగొట్టుకున్నారని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ గురువారం ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ‘ఫేక్’ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదలైన రోజు స్టాక్ మార్కెట్ సూచీలు విపరీతంగా పెరిగిపోయాయని, ఈ నెల 4న ఎన్నికల అసలు ఫలితాలు వెల్లడయ్యాక సూచీలు ఒక్కసారిగా కుప్పకూలాయని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో మోదీ, అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్టాక్ మార్కెట్ గురించి మాట్లాడారని, షేర్లు కొనాలంటూ ప్రజలకు సూచించారని చెప్పారు. స్టాక్ మార్కెట్లు, షేర్ల గురించి ప్రధానమంత్రి, హోంమంత్రి బహిరంగంగా మాట్లాడడం దేశంలో ఇదే మొదటిసారి అని గుర్తుచేశారు. ప్రధానమంత్రి, హోంమంత్రి చేసే పని స్టాక్ మార్కెట్ సలహాలు ఇవ్వడమేనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇన్వెస్ట్‌మెంట్ సలహాలు ఎందుకిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు లెక్క తప్పుతాయని బీజేపీ నేతలకు ముందే తెలుసని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 220 సీట్ల వరకు వచ్చే అకాశం ఉందని అంతర్గత అధికారిక సర్వేలో తేలిందన్నారు. 200 నుంచి 220 సీట్లు వస్తాయంటూ నిఘా సంస్థలు మోదీ ప్రభుత్వానికి నివేదించాయని తెలిపారు. ఇదంతా తెలిసి కూడా 5 కోట్ల కుటుంబాలకు పెట్టుబడి సలహాలు ఎందుకిచ్చారని మోదీ, అమిత్ షాపై రాహుల్ మండిపడ్డారు.

### రిటైల్ ఇన్వెస్టర్లను ముంచేశారు

షేర్ల విలువను తారుమారు చేసిన ఆరోపణలపై సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న బిజినెస్ గ్రూప్‌నకు చెందిన మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో మోదీ, అమిత్ షా స్టాక్ మార్కెట్ పెట్టుబడి సలహాలను ఇచ్చారని రాహుల్ పేర్కొన్నారు. తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదల చేసిన వారికి, బీజేపీకీ, ఎగ్జిట్ పోల్స్ ఫలితాలకు ఒక్కరోజు ముందు పెట్టుబడి పెట్టిన విదేశీ ఇన్వెస్టర్లకు మధ్య ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నించారు. దీని వెనుక భారీ కుట్ర ఉందన్నారు. మోదీ, అమిత్ షా సలహాలను విశ్వసించి పెట్టుబడిన పెట్టిన భారత రిటైల్ ఇన్వెస్టర్ల సంపదను కొందరు బడాబాబులు కాజేశారని ఆరోపించారు. ఇన్వెస్టర్లను ముంచేసి రూ.వేల కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. మోదీ, అమిత్ షాతోపాటు తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ప్రకటించిన వారిపై దర్యాప్తు జరపాలని రాహుల్ డిమాండ్ చేశారు.

మీడియా సమావేశంలో రాహుల్ వెల్లడించిన ప్రకారం ఎప్పుడేం జరిగిందంటే

మే 13: జూన్ 4 (ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యే రోజు) కంటే ముందే షేర్లు కొనేసి పెట్టుకోండి అని అమిత్ షా సూచించారు.

మే 19: జూన్ 4న స్టాక్ మార్కెట్ రికార్డులు బద్ధలవుతాయి. కొత్త రికార్డులు సృష్టించడం ఖాయం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

జూన్ 1: సార్వత్రిక ఎన్నికల్లో తుది దశ పోలింగ్ జరిగింది. సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి.

జూన్ 3: కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వం స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి రాబోతున్నట్లు ఎగ్జిట్ పోల్స్ వెల్లడించడంతో స్టాక్ మార్కెట్ రికార్డు స్థాయిలో పుంజుకుంది. సూచీలు ఆల్‌టైమ్ అత్యధిక స్థాయికి చేరుకున్నాయి.

జూన్ 4: ఓట్ల లెక్కింపు మొదలైంది. బీజేపీకి మెజార్టీ సీట్లు వచ్చే అవకాశం లేదని తేలింది. దాంతో స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలింది. మార్కెట్‌లో పెట్టుబడి పెట్టిన చిన్నస్థాయి ఇన్వెస్టర్ల సంపద రూ.30 లక్షల కోట్ల మేర కరిగిపోయింది.

### పస లేని ఆరోపణలు

### పీయూష్ గోయల్ మండిపాటు

స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద కుంభకోణం జరిగిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఖండించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి ఎదురైన ఓటమిని తట్టుకోలేక ఇలాంటి పస లేని ఆరోపణలు చేస్తున్నారని రాహుల్‌పై మండిపడ్డారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. ఇన్వెస్టర్లను దగా చేయొద్దని సూచించారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాల తర్వాత మన మార్కెట్‌లో విదేశీ పెట్టుబడిదారులు అధిక రేట్ల వద్ద భారీగా షేర్లు కొన్నారని, వాటిని భారత ఇన్వెస్టర్లు విక్రయించి, లాభం పొందారని పీయూష్ గోయల్ వివరించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో కేవలం రూ.67 లక్షల కోట్లు ఉన్న స్టాక్ మార్కెట్ విలువ ఇప్పుడు రూ.415 లక్షల కోట్లకు చేరిందని గుర్తుచేశారు. దేశీయ, రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా లబ్ధి పొందారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వ పాలనలో స్టాక్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందిందన్నారు. మార్కెట్‌లో నమోదైన ప్రభుత్వ రంగ సంస్థల విలువ 4 రెట్లు పెరిగిపోయిందని పేర్కొన్నారు. మోదీ పాలనలో భారత్ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందని గుర్తుచేశారు.

# ముందున్నది ముసళ్ల పండగే..

## - మోడీ ఏకచ్ఛత్రాధిపత్యానికి గండి

## - నడ్డా వ్యాఖ్యలపై ఆర్ఎస్ఎస్ ఆగ్రహం

## - పార్టీలో రగులుతున్న అసమ్మతి చిచ్చు

## - మిత్రులను మెప్పించకుంటే ముప్పే




న్యూఢిల్లీ : దేశభక్తి ముసుగులో దశాబ్దం పాటు బీజేపీ సాగించిన ఆధిపత్యానికి ఎట్టకేలకు అడ్డుకట్ట పడింది. లోక్సభ ఎన్నికల్లో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీని చేరుకోలేకపోవడంతో మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల్లో తగిలిన ఎదురు దెబ్బల నుండి కోలుకోవడానికి ఆ పార్టీకి చాలా కాలమే పట్టేలా ఉంది. గత పది సంవత్సరాలుగా కమలదళంలో అంతా కేంద్రీకృత రాజకీయాలే నడిచాయి. మోడీ ఆడింది ఆట%ొ%పాడింది పాటలా సాగిపోయింది. సంస్థాగతంగా పార్టీ బలపడలేదు. పాత మూస పద్ధతిలోనే వ్యవహారాలు నడిచాయి. బీజేపీ సంస్థాగతంగా ప్రధాని మోడీ, ఆయన ఇద్దరు ప్రధాన సన్నిహితులు అమిత్ షా, జేపీ నడ్డాల నియంత్రణలో ఉండిపోయింది. ఈ ఇద్దరిలో కూడా అమిత్ షా తరచుగా ప్రధానితో సంప్రదింపులు జరిపేవారు. వారిద్దరూ తీసుకున్న నిర్ణయాలను అమలు చేసేందుకే నడ్డా పరిమితమయ్యే వారు. బీజేపీ అధ్యక్షుడుగా నడ్డా పదవీకాలం జనవరితోనే ముగిసింది. లోక్సభ ఎన్నికలు రావడంతో ఆయన ఆ పదవిలోనే కొనసాగుతూ వచ్చారు. ఇప్పుడు నూతన అధ్యక్షుడిని బీజేపీ ఎన్నుకోవాల్సి ఉంటుంది.

### ఆయన ఇటు%ొ% ఈయన అటు

2019లో అమిత్ షాకు కేంద్ర మంత్రి పదవిని, నడ్డాకు పార్టీ అధ్యక్ష పదవిని మోడీ కట్టబెట్టారు. అంతకుముందు నడ్డా కేంద్ర క్యాబినెట్లో ఉండేవారు. అమిత్ షా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించే వారు. 2019లో మోడీ రెండోసారి ప్రధాని పదవిని చేపట్టిన తర్వాత వీరిద్దరి పదవులు మారాయి. అప్పటి మాదిరిగా ఇప్పుడు బీజేపీకి చట్టసభలో మెజారిటీ లేదు. మిత్రపక్షాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుంది. గత దశాబ్ద కాలంలో కొనసాగిన కేంద్రీకృత రాజకీయాలను ఇప్పుడు మిత్రులు సహిస్తారా లేదా అనేది వేచి చూడాల్సిన విషయం.

### ప్రక్షాళన అనివార్యం

మోడీ ప్రభుత్వంలో అమిత్ షాకు లభించిన ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. క్యాబినెట్లో ఆయనది రెండో స్థానం. ఇప్పుడు ఆ స్థానాన్ని మిత్రపక్షాలు అంగీకరించకపోవచ్చు. విధానపరమైన ప్రతి నిర్ణయం ప్రధాని కార్యాలయంలోనే జరగడానికి ఆ పార్టీలు ఒప్పుకోకపోవచ్చు. ఈ పరిస్థితుల్లో మోడీ ముందున్న తక్షణ కర్తవ్యం ప్రభుత్వాన్ని సుస్థిరపరచుకోవడం. ముందుగా మిత్రుల డిమాండ్లను తీరుస్తూ, ఆ తర్వాత తన అధికారాన్ని పెంచుకోవడానికి ఆయన ప్రయత్నించాల్సి ఉంటుంది. నడ్డా స్థానంలో పార్టీ అధ్యక్షుడిని నియమించుకోవడంతో పాటు సంస్థాగతంగా బీజేపీని పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే నూతన అధ్యక్షుడే తన బృందాన్ని ఎంపిక చేసుకోవాలి.

### అదంత ఈజీ కాదు

బీజేపీలోని త్రిమూర్తుల (మోడీ, షా, నడ్డా) మధ్య సంబంధాలు, వీరిలో కూడా నడ్డాకు పెద్దగా అధికారాలు లేకపోవడం వంటి అంశాలను పరిశీలిస్తే ఆయన తనకు తానుగా అలాంటి ప్రకటన చేసి ఉంటారని భావించలేము. ఈ ప్రకటన పార్టీ అత్యున్నత స్థాయిలో తీసుకున్న నిర్ణయం మేరకు వచ్చిందేనని పరిశీలకులు చెబుతున్నారు. ఏదేమైనా ఇలాంటి ప్రకటనలు మోడీని ముమ్మందు మరిన్ని ఇబ్బందుల్లో పడేసే అవకాశం ఉంది. ఆర్ఎస్ఎస్కు చెందిన పలువురు ప్రచారక్లను (పూర్తి స్థాయి కార్యకర్తలు) పార్టీ కోసం పనిచేసేందుకు పంపారు. ఈ నేపథ్యంలో బీజేపీ వ్యవహారాల్లో ఆర్ఎస్ఎస్ ప్రమేయాన్ని తక్కువగా అంచనా వేయలేము. ఎన్నికల ఫలితాలను చూస్తుంటే ఆర్ఎస్ఎస్ ప్రభావం నుండి బీజేపీ బయటపడడం అంత సులభంగా కన్పించదు.

### ఆర్ఎస్ఎస్ సహకారం లేకుంటే%ొ

%అమిత్ షా బీజేపీ అధ్యక్షుడు అయిన తర్వాత ఆ పార్టీలో ఎవరైనా చేరేందుకు వీలుగా ‘మిస్డ్ కాల్’ విధానాన్ని ప్రవేశపెట్టారు. బీజేపీ సభ్యత్వం పొందాలంటే పెద్దగా కష్టపడాల్సిన పని లేకుండా చేశారు. ప్రపంచంలో బీజేపీయే అతి పెద్ద పార్టీ అని, చైనా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం కంటే బీజేపీ సభ్యులే అధిక సంఖ్యలో ఉన్నారని నాయకత్వం భావించింది. కానీ ఓ సిద్ధాంతానికి, కార్యక్రమానికి పార్టీ నాయకత్వం కట్టుబడలేదు. ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసే కార్యకర్తలు ఆ పార్టీకి లేరు. ఆర్ఎస్ఎస్ స్వయంసేవకుల వ్యవస్థ తోడ్పాటు లేకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించడం బీజేపీకి సాధ్యమయ్యే పనికాదు. నడ్డా ప్రకటన నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ మద్దతు పొందడం ఇకపై బీజేపీకి అంత సులభం కాదు. నడ్డా ప్రకటనతో ఆర్ఎస్ఎస్ మాత్రమే కాదు%ొ%దాని అనుబంధ కార్మిక, రైతు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహంతో ఉన్నాయి. బాహాటంగా నిరసన వ్యక్తం చేయకపోయినప్పటికీ లోలోన రగిలిపోతున్నాయి.

### ఈ జాగ్రత్తలు తప్పవు

2001లో మోడీ తొలిసారిగా రాజ్యాంగ పదవిని చేపట్టారు. అప్పటి నుండి నిన్నటి వరకూ ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టినా, ప్రధాని పదవిని నిర్వహించినా పూర్తి మెజారిటీతోనే ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలన సాగించారు. ఇప్పుడు తొలిసారిగా మెజారిటీకి దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాని తన పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో వ్యవహరించేటప్పుడు ఆచితూచి అడుగులు వేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయాల విషయంలో కూడా మిత్రులు, పార్టీ నేతలను ఎప్పటికప్పుడు సంప్రదించాల్సి ఉంటుంది. సొంత పార్టీ నేతలతోనూ, సంఘ్ పరివార్తోనూ జాగ్రత్తగా మసలు కోవాల్సి ఉంటుంది. నూతన భారతావనిని ఆవిష్కరించడం మాట అటుంచి, ముందుగా నూతన బీజేపీకి రూపకల్పన చేసే విషయంపై దృష్టి సారిస్తే మంచిది. లేకుంటే ముందున్నది ముసళ్ల పండగే అవుతుంది.


### బీజేపీ సెల్ఫ్ గోల్

అయితే బీజేపీ ఎదుర్కోబోయే అతి పెద్ద సవాలు ఆర్ఎస్ఎస్తో సంబంధాలు. ఎన్నికల ప్రచారం సందర్భంగా నడ్డా ఓ సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కార్యకలాపాలలో%ొ%అవి ఎన్నికలు కావచ్చు లేదా ప్రచారం కావచ్చు%ొ% ఆర్ఎస్ఎస్ అవసరం లేదని స్పష్టం చేశారు. నడ్డా వ్యాఖ్యలతో బీజేపీ సెల్ఫ్ గోల్ చేసుకుంది. ఆయన వ్యాఖ్య కారణంగానే బీజేపీ మ్యాజిక్ ఫిగర్ 272ని చేరుకోలేకపోయిందన్న వాదన కూడా విన్పిస్తోంది.

### పెల్లుబుకుతున్న అసమ్మతి

బీజేపీ నాయకత్వానికి పార్టీలోని పలువురు సీనియర్ నేతలు మద్దతు ఇస్తూ ఉండవచ్చు. కానీ అనేక రాష్ట్రాల్లో అసమ్మతి నివురుగప్పిన నిప్పులా ఉంది. అది ఏ క్షణంలో అయినా అగ్నిపర్వతం మాదిరిగా పేలి పోవచ్చు. ముఖ్యంగా సంవత్సరాల తరబడి బీజేపీ కోసం కష్ట పడుతూ విధేయులుగా ఉన్న వారికి కాకుండా ఇటీవలే పార్టీ తీర్థం పుచ్చుకున్న వలస వాదులకు టిక్కెట్లు ఇవ్వడంతో ఆగ్రహం పెల్లుబుకు తోంది. ఒకవేళ మోడీ ముమ్మందు కూడా ఫిరాయింపులను ప్రోత్సహిస్తే ఈ ఆగ్రహజ్వాలలు మరింతగా ప్రజ్వరిల్లే ప్రమాదం ఉంది. ఇదిలావుండగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్తో మోడీకి ఉన్న సంబంధాలు అంత సజావుగా లేవు. యోగి ప్రాధాన్యత ఎక్కడ పెరుగుతుందోనన్న ఆందోళన మోడీలో కన్పిస్తోంది. అందుకే యోగిని ఎప్పటికప్పుడు నియంత్రించేందుకు ప్రయత్నించారు. నితిన్ గడ్కరీ వంటి పలువురు సీనియర్ నేతల విషయంలోనూ మోడీ ప్రవర్తన ఇలాగే ఉంది. తాజా ఎన్నికల్లో మోడీ ప్రాభవం మసకబారడంతో అసమ్మతి కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది. వీటిని పరిష్కరించ లేకపోతే మోడీ నాయకత్వానికే ఎసరు రావచ్చు.

## ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి..
# సోనియాగాంధీతో భేటీ




హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం, పార్టీలో తాజా రాజకీయ పరిణామాలు ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఇవాళ ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశానికి ఆయన హాజరు కానున్నారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ నేతలతో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు. తాజాగా లోక్సభ ఎన్నికలు ముగియనున్న నేపథ్యంలో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై చర్చించనున్నట్లు సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జ్ దీపదాస్ మున్సి కూడా పాల్గంటారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీ చంద్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు కూడా హాజరుకానున్నారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు అత్యంత సన్నిహితులకు అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరికీ సీట్లు ఇచ్చే అవకాశం లేదు. అలాంటి వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటామని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఇద్దరు ముగ్గురు నేతలను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ అగ్రనాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే తదుపరి ప్రక్రియను పూర్తి చేసేందుకు రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.

## 50శాతం పెరిగిన రష్యా చమురు ఆదాయం




బ్లూమ్బెర్గ్ పాశ్చాత్య ఆంక్షలకు అనుగుణంగా దేశాన్ని నడపటంతో ముడిచమురు ధరలు పెరిగాయి. ఏడాది క్రితంతో పోలిస్తే రష్యా చమురు ఆదాయం గత నెలలో దాదాపు 50శాతం పెరిగిందని బ్లూమ్బెర్గ్ గురువారం రిపోర్ట్ చేసింది. అంతర్జాతీయ ఒత్తిడి, లోటు అంచనాలు ఉన్నప్పటికీ క్రూడ్ అమ్మకాల ద్వారా వచ్చే మాస్కో ఆదాయం పెరిగింది. రష్యా ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ఆధారంగా తయారు చేసిన బ్లూమ్బెర్గ్ లెక్కల ప్రకారం మే నెలలో చమురు సంబంధిత పన్నులు 632.5 బిలియన్ రూబిళ్లు (7.1 బిలియన్ డాలర్ల)కు పెరిగాయి. మొత్తం చమురు, గ్యాస్ లాభాలు 39శాతం పెరిగి 793.7 బిలియన్ రూబిళ్లు (8.9 బిలియన్ డాలర్ల)కు చేరుకున్నాయని రష్యా ప్రధానంగా ఎగుమతి చేసే యురల్స్ క్రూడ్పై క్రమంగా పెరుగుతున్న ధరల డేటా చూపించింది.యురల్స్ బ్యారెల్ 74.98 డాలర్ల ధర ఆధారంగా మంత్రిత్వ శాఖ మే పన్నులను లెక్కించింది. ఇది ఏడాది క్రితం 58.63 డాలర్లు ఉండేది. రష్యన్ చమురుపై జి-7, యూరోపియన్ యూనియన్ ప్రవేశపెట్టిన ఆంక్షల కారణంగా బ్యారెల్కు 60 డాలర్ల ధర పరిమితి ఉన్నప్పటికీ, గ్లోబల్ బ్రెంట్ బెంచ్మార్క్లో యురల్స్ క్రూడ్కు ఇచ్చే డిస్కౌంట్ తగ్గింది. మాస్కో ఎగుమతి ఆదాయాలను తగ్గించడానికి డిసెంబర్ 2022లో ఆంక్షలు విధించబడ్డాయి. ఫిబ్రవరి 2023లో రష్యా పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులపై ఇలాంటి పరిమితులు విధించబడ్డాయి. ఈ ఆంక్షలకు ప్రతిస్పందనగా రష్యా తన ఇంధన ఎగుమతులను ఆసియాకు - ముఖ్యంగా భారతదేశం, చైనాలకు మార్చింది. ఇక్కడ రష్యా చమురు పశ్చిమ దేశాల ధరల పరిమితి కంటే ఎక్కువగా విక్రయించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఫెడరల్ బడ్జెట్కు చమురు, గ్యాస్ ఆదాయాలపై ప్రాథమిక నివేదికను మేలో విడుదల చేసింది. ఇది జనవరి, ఏప్రిల్ మధ్య ఇంధన ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం 11.68 బిలియన్ రూబిళ్లు (131.2 మిలియన్ డాలర్లు) పెరిగింది. 2023లోని అదే కాలంతో పోలిస్తే ఇది 50.1శాతం పెరిగింది..ఆర్థిక మంత్రిత్వ శాఖ సమాచారం ఆధారంగా ఇంధన లాభాలు పెరిగినప్పటికీ ఈ ఏడాది చమురు, గ్యాస్ ఆదాయాల అంచనాలను 11.5 ట్రిలియన్ రూబిళ్లు (129.2 బిలియన్ డాలర్ల) నుంచి 10.99 ట్రిలియన్ రూబిళ్లు (123.4 బిలియన్ డాలర్ల)కు తగ్గించాలని ప్రతిపాదించారు. రష్యా చమురు ఈ ఏడాది 71.30 డాలర్ల మునుపటి ప్రొజెక్షన్తో పోలిస్తే ఈ ఏడాది బ్యారెల్కు 65 డాలర్ల వద్ద వర్తకం చేస్తుందని అంచనా వేస్తున్నందున ఈ డౌన్వర్డ్ రివిజన్ అవసరం ఏర్పడింది.


## ఉక్రెయిన్కు నాటో దళాలను పంపాలన్న మాక్రాన్ను అడ్డుకున్న బైడెన్



ఢిల్లీ : పొలిటికో ఉక్రెయిన్లో కీవ్ దళాలకు శిక్షణ ఇవ్వడానికి పాశ్చాత్య శిక్షకులను పంపాలని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేసిన ప్రతిపాదనను అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ నిరోధించినట్లు పొలిటికో పేర్కొంది. శుక్రవారం ప్రచురించిన ఒక కథనం ప్రకారం, ఉక్రెయిన్కు నాటో దళాలను పంపడం వల్ల కలిగే పర్యవసానాల గురించి బైడెన్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఉక్రెయిన్కు నాటో నిపుణులను పంపించే లక్ష్యంతో మాక్రాన్ పాశ్చాత్య దేశాల సంకీర్ణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నాడని వార్తా సంస్థలు గతంలో అనేక కథనాలను ప్రచురించాయి. ఈ విషయాన్ని పారిస్ అధికారికంగా ధృవీకరించలేదు. 'ఇంకా తీసుకోవలసిన నిర్ణయాలపై' తాను వ్యాఖ్యానించనని మాక్రాన్ పేర్కొన్నాడు. అయినప్పటికీ, ఫ్రెంచ్ ప్రధాన మంత్రి గాబ్రియేల్ అట్టల్ ఉక్రెయిన్కు సైనిక శిక్షకులను పంపడంపై 'నిషేధం' లేదని చెప్పాడు. ఫ్రెంచ్ శిక్షకులు ఇప్పటికే ఫ్రాన్స్లో, దాని పొరుగు దేశాల భూభాగంలో దాదాపు 10,000 మంది ఉక్రేనియన్ దళాలకు శిక్షణ ఇచ్చారని ఆయన అన్నాడు. బాల్టిక్ ప్రాంతంలోని లిథువేనియా, ఎస్టోనియా వంటి అనేక నాటో సభ్య దేశాలు ఈ ఆలోచనకు మద్దతునిచ్చాయి. ఉక్రెయిన్కు శిక్షకులను పంపడానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. కొన్ని దేశాలు ఇప్పటికే ఉక్రెయిన్లో 'సైనికులకు శిక్షణ ఇస్తున్నాయని' ఎస్టోనియన్ ప్రధాన మంత్రి కాజా కల్లాస్ పేర్కొన్నాడు. కానీ ప్రత్యేకంగా అవి ఏఏ దేశాలు అనే విషయాన్ని పేర్కొనలేదు. కీవ్ కూడా మాక్రాన్ ప్రణాళికను ధృవీకరించింది. ఫ్రెంచ్ శిక్షకులను ఉక్రేనియన్ శిక్షణా సౌకర్యాలను సందర్శించడానికి, ఉపయోగించడానికి, అనుమతించడానికి ఉక్రెయిన్ టాప్ కమాండర్ అలెగ్జాండర్ సిర్స్కీ ఇప్పటికే అన్ని పత్రాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నాడు. సీనియర్ ఉక్రేనియన్ చట్టసభ సభ్యుడు అలెక్సీ గోంచరెంకో కూడా ఫ్రెంచ్ సైనిక నిపుణుల మొదటి బృందం ఇప్పటికే దేశానికి చేరుకుందని పేర్కొన్నాడు. ఉక్రెయిన్లోని విదేశీ సైనిక సిబ్బంది ఎక్కడి నుంచి వచ్చినప్పటికీ, వారు సైనికులు/ శిక్షకులు అనే దానితో సంబంధం లేకుండా దాడులకు చట్టబద్ధమైన లక్ష్యాలుగా పరిగణించబడతారని రష్యా పదేపదే హెచ్చరించింది. 'వాస్తవం ఏమిటంటే, ఉక్రేనియన్ సైన్యానికి శిక్షణ ఇవ్వడంలో పాల్గొనే శిక్షకులకు ఎటువంటి ప్రత్యేక రక్షణలు ఉండవు. వారు ఫ్రెంచా, కాదా అనేది పట్టింపు ఉండదు' అని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఈ వారం ప్రారంభంలో చెప్పాడు.

# ఇండియాలో అన్ని కులాలకూ ప్రాతినిధ్యం

- ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకూ సముచిత స్థానం
- ఎన్డీఏ ఎంపీల్లో కానరాని ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు
- అగ్ర కులాలకే అధిక ప్రాధాన్యత




న్యూఢిల్లీ :సార్వత్రిక ఎన్నికల సమరంలో కులాలు ప్రధాన పాత్ర పోషించాయి. అటు అధికార ఎన్డీఏ, ఇటు ప్రతిపక్ష ఇండియా ఫోరం సామాజిక న్యాయాన్ని పరస్పర విరుద్ధమైన దృష్టితో చూశాయి. ఒకే మతం నీడన హిందూ కులాలను ఏకం చేసేందుకు బీజేపీ ప్రయత్నించింది. మరో వైపు సామాజిక న్యాయ సాధనకు కులం కీలకమైన సాధనమని ప్రతిపక్ష కూటమి భావించింది. మొత్తంమీద ఎన్డీఏతో పోలిస్తే ఇండియా బ్లాక్ లోనే వివిధ కులాలు, వర్గాలకు సముచిత ప్రాధాన్యత లభించినట్టు కన్పిస్తోంది. ఈ నేపథ్యంలో 2019, 2024 ఎన్నికల్లో దిగువసభలో వివిధ కులాలు, వర్గాలకు లభించిన ప్రాతినిధ్యాన్ని పరిశీలిస్తే%ా

%ఏ కులం వారు ఎందరు?

17వ లోక్సభ సభ్యుల్లో 28.5 శాతం మంది అగ్రకులాల వారు ఉండగా 18వ సభకు 25.8 శాతం మంది మాత్రమే ఎన్నికయ్యారు. కర్నాటకకు చెందిన ఒక్కలిగులు, తమిళనాడులోని వెల్లలాలు, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని జాట్లు, బీహార్లోని కుర్మీలు, కొయిరీలు, మధ్యప్రదేశ్లోని లోధాలు, ఆంధ్రప్రదేశ్లోని కమ్మ, రెడ్లు%ా%ఇలా కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైన కులాల వారు గత సభలో 14.4 శాతం మంది ఉంటే రాబోయే సభలో 13.6 శాతం మంది ఉంటారు. ఓబీసీల సంఖ్య 22.8 శాతం నుంచి 25.4 శాతానికి పెరిగింది. ఎస్సీల సంఖ్య 15.5 శాతం నుంచి 15.8 శాతానికి స్వల్పంగా పెరగ్గా ఎస్టీల సంఖ్య 10.1 శాతం వద్ద స్థిరంగా ఉంది. ముస్లింల సంఖ్య 5.0 శాతం నుంచి 4.4 శాతానికి తగ్గింది. క్రైస్తవుల సంఖ్య అప్పుడు, ఇప్పుడూ 1.3 శాతంగానే ఉంది. సిక్కుల సంఖ్య 2.0 శాతం నుంచి 2.4 శాతానికి పెరిగింది. గత లోక్సభలో బౌద్ధులు 0.2 శాతం మంది ఉంటే ఇప్పుడు ఒక్కరు కూడా లేరు. గుర్తించని కులాల వారు గత సభలో 0.2 శాతం మంది ఉంటే 18వ లోక్సభలో వారి సంఖ్య 1.1 శాతానికి పెరుగుతుంది.

హిందీ రాష్ట్రాల్లో%ా

%హిందీ రాష్ట్రాల్లో కులాలు, వర్గాల ప్రాతినిధ్యాన్ని పరిశీలిస్తే%ా% అగ్ర కులాల వారి సంఖ్య 38.9 శాతం నుంచి 32.7 శాతానికి తగ్గిపోయింది. కొన్ని ప్రాంతాలకే పరిమితమైన కులాలకు చెందిన వారి సంఖ్య 6.2 శాతం నుంచి 6.6 శాతానికి పెరిగింది. ఓబీసీ సభ్యుల సంఖ్య కూడా 25.7 శాతం నుంచి 31.0 శాతానికి పెరిగింది. ఎస్సీల సంఖ్య 17.3 శాతం నుంచి 17.7 శాతానికి, ఎస్టీల సంఖ్య 8.0 శాతం నుంచి 8.4 శాతానికి పెరిగింది. హిందీ రాష్ట్రాల నుంచి ముస్లింల ప్రాతినిధ్యం మాత్రం 3.5 శాతం నుంచి 3.1 శాతానికి తగ్గిపోయింది.

కూటముల వారీగా..

%కులాలు, వర్గాల వారీగా ఎన్డీఏ, ఇండియా ఫోరం తరఫున లోక్సభకు ఎన్నికైన సభ్యుల వివరాలను పరిశీలిస్తే%ా%ఎన్డీఏ ఎంపీల్లో అగ్రకులాల వారు 33.2 శాతం, ఇండియా బ్లాక్కి చెందిన వారు 12.4 శాతం మంది ఉన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే కన్పించే కులాలకు సంబంధించిన సభ్యులు ఎన్డీఏ పక్షాన 15.7 శాతం మంది ఎన్నికైతే ఇండియా బ్లాక్ నుంచి 11.9 శాతం మంది గెలుపొందారు. ఎన్డీఏ ఎంపీల్లో ఓబీసీలు 26.2 శాతం మంది ఉంటే ఇండియా బ్లాక్ ఎంపీలు 30.7 శాతం మంది ఉన్నారు. ఎన్డీఏ ఎంపీల్లో ఎస్సీలు 13.3 శాతం, ఎస్టీలు 10.8 శాతం మంది ఉండగా ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులకు ప్రాతినిధ్యం లేదు. అదే ఇండియా బ్లాక్లో ఎస్సీలు 17.8 శాతం, ఎస్టీలు 9.9 శాతం, ముస్లింలు 7.9 శాతం, క్రైస్తవులు 3.5 శాతం, సిక్కులు 5 శాతం ఉన్నారు.

# కాంగ్రెస్ సెంచరీ

- ఇండిపెండెంట్ 'మహా' ఎంపీ బేషరతు మద్దతు
- వందకు చేరిన హస్తం పార్టీ బలం
- సాంగ్లీ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైన విశాల్ పాటిల్



న్యూఢిల్లీ : లోక్సభ ఎన్నికల్లో 99 స్థానాల వద్ద ఆగిపోయిన కాంగ్రెస్ ఇప్పుడు సెంచరీ మార్కును చేరింది. మహారాష్ట్రలోని సాంగ్లీ లోక్సభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎంపీగా ఎన్నికైన విశాల్ పాటిల్ కాంగ్రెస్ పార్టీకి తన బేషరతు మద్దతును ప్రకటించారు. దీంతో 18వ లోక్సభలో కాంగ్రెస్ పార్టీ బలం పెరిగింది. కాంగ్రెస్కు ఇప్పుడు 100 మంది ఎంపీలు ఉన్నారు. లోక్సభ ఎన్నికల ప్రకటన తర్వాత, కాంగ్రెస్ సంప్రదాయక కంచుకోట అయిన సాంగ్లీ సీటు శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాక్రే)కి దక్కటంతో కాంగ్రెస్ కార్యకర్తలు కలత చెందారు. అయితే విశాల్ పాటిల్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. విశాల్ పాటిల్ మహావికాస్ అఘాడి(ఎంవీఏ), మహాయుతి(ఎన్డీఏ) రెండింటి అభ్యర్థులను ఓడించారు. రెండుసార్లు బీజేపీ ఎంపీగా ఎన్నికైన సంజయ్ పాటిల్ కంటే విశాల్ పాటిల్కు 1,00,053 ఓట్లు ఎక్కువ వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ పాటిల్ లేఖ అందిన తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మా జ్యోతిబా పూలే, బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ వంటి స్ఫూర్తిదాయక మహనీయులకు విశాల్ పాటిల్ నిర్ణయం సముచితమైన నివాళి అని ఖర్గే ప్రశంసలు గుప్పించారు.

విశాల్ పాటిల్ ఎవరు?

విశాల్ పాటిల్ కుటుంబానికి కాంగ్రెస్, గాంధీ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వసంతదాదా పాటిల్ మనవడు విశాల్ పాటిల్. విశాల్ దివంగత తండ్రి ప్రకాష్ బాపు పాటిల్ కూడా ఎంపీగా ఉండగా, ఆయన సోదరుడు ప్రతీక్ పాటిల్ యూపీఏ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. సాంగ్లీ లోక్సభ నియోజకవర్గం ఎప్పుడూ కాంగ్రెస్కు కంచుకోటే. అయితే 2014లో లోక్సభ ఎన్నికల్లో విశాల్ సోదరుడు ప్రతీక్ పాటిల్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. 2019 లో, విశాల్.. రైతు నాయకుడు రాజు శెట్టి స్వాభిమాని షెట్కారీ పార్టీ నుంచి ఎన్నికలలో పోటీ చేశాడు. అయితే ఓట్ల చీలిక కారణంగా.. బీజేపీ అభ్యర్థి సంజయ్ పాటిల్ రెండోసారి ఇక్కడ నుంచి గెలిచారు.

దళిత, ముస్లిం ఓట్లు నిర్ణయాత్మక అంశం

2019 లోక్సభ ఎన్నికలలో సాంగ్లీ లోక్సభ నియోజకవర్గంలో చీలిక ఏర్పడింది. వంచిత్ బహుజన్ అఘాడి(వీబీఏ) అభ్యర్థి 2.5 లక్షలకు పైగా ఓట్లు సాధించటంతో అది కాస్తా విశాల్ ఓటమికి దారితీసింది. అయితే, ఈ ఏడాది ఎన్నికల్లో వీబీఏ తన సొంత అభ్యర్థిని నిలబెట్టకుండా విశాల్కు మద్దతిచ్చింది. దీంతో దళిత, ముస్లిం ఓట్లు విశాల్కు కలిసొచ్చాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. మరోవైపు, మహాయుతి అభ్యర్థి సంజయ్ పాటిల్ కోసం యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ర్యాలీలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో అభివృద్ధి పనుల కంటే హిందుత్వ, హిందూ-ముస్లిం అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారు. ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొట్టి మతం ఆధారంగానే ఓట్లు సాధించాలనేది వారి ప్రచార ప్రసంగాల్లో కనిపించింది. అయితే, సాంగ్లీలోని ఓటర్లు మాత్రం హిందుత్వ కార్డును తిరస్కరించి విశాల్ పాటిల్ను తమ ఎంపీగా ఎన్నుకున్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగానూ ఎన్డీఏకు చేదు ఫలితాలు రావటంతో ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్.. తన పదవికి సిద్ధమైన విషయం విదితమే.

# రాముడి పేరుతో వ్యాపారం

- దేశాన్ని మోసం చేశారు
- ప్రజలు దీన్ని అర్థం చేసుకున్నారు
- అయోధ్యలో గెలిచిన ఫైజాబాద్ ఎంపీ, ఎస్పీ నేత అవధేశ్ ఆరోపణలు



లక్నో : రాముడి పేరుతో బీజేపీ వ్యాపారం చేసిందనీ, అసత్యాలు ప్రచారం చేసి దేశాన్ని మోసం చేసిందని ఫైజాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిపై సంచలన విజయం సాధించిన దళిత నేత, సమాజ్వాద్ పార్టీ(ఎస్పీ) నాయకుడు అవధేశ్ ప్రసాద్ ఆరోపించారు. వాస్తవానికి రామ మందిర నిర్మాణం జరిగిన అయోధ్య ప్రాంతం.. ఫైజాబాద్ లోక్సభ నియోజకవర్గం కిందకు వస్తుంది. రామ మందిర నిర్మాణం పేరుతో ఫైజాబాద్లోనే కాకుండా దేశం మొత్తం హిందువుల ఓట్లను కొల్లగొట్టాలని బీజేపీ భావించింది. అయితే, బీజేపీకి ఫైజాబాద్లోనే ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడ నుంచి రెండు సార్లు ఎంపీగా విజయం సాధించిన బీజేపీ నాయకుడు లల్లూ సింగ్ను.. ఎస్పీ దళిత నాయకుడు అవధేశ్ ప్రసాద్ మట్టికరిపించారు. రామ మందిర ప్రాంతంలోనే ఈ ఓటమి బీజేపీకి మింగుపడటంలేదని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. కాగా, రిజర్వ్డ్ సీటు నుంచి పోటీ చేసి, బీజేపీ ఇలాఖాలో ఆ పార్టీ అభ్యర్థిని ఓడించిన అవధేశ్ విజయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆయన విజయాన్ని స్థానిక ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న దళిత నాయకులు, సామాజికవేత్తలు అభినందిస్తున్నారు. ఎస్పీ వ్యవస్థాపక సభ్యుడైన అవధేశ్.. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా కూడా ఎన్నికయ్యారు. అయితే, బీజేపీపై అవధేశ్ మాత్రం సంచలన ఆరోపణలు చేస్తున్నారు. బీజేపీ రాముడి పేరుతో వ్యాపారం చేసిందని అన్నారు. 'హమ్ రామ్ కో లాయే హై (మేము రాముడిని తిరిగి తీసుకువచ్చాము)' అంటూ బీజేపీ దేశంలో అసత్యాలను ప్రచారం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రాముడి పేరుతో దేశాన్ని మోసం చేశారు. రాముడి పేరుతో వ్యాపారం చేశారు. రాముడి పేరుతో ద్రవ్యోల్బణం పెరిగేలా చేశారు. రాముడి పేరుతో నిరుద్యోగాన్ని సృష్టించారు. రాముడి పేరుతో పేదలను, రైతులను ఏరివేసారు. రాముడి గౌరవాన్ని ధ్వంసం చేసేలా బీజేపీ పని చేసింది. ప్రజలు దీన్ని అర్థం చేసుకున్నారు' అని ఎస్పీ ఎంపీ అవధేశ్ ప్రసాద్ అన్నారు. ' నాపై అందరికీ నమ్మకం ఉంది. కులం ప్రస్తావనకు రాలేదు. రాజ్యాంగాన్ని మార్చాలంటే బీజేపీకి 400 సీట్లు అవసరమని లల్లూ సింగ్ అన్నారు. అతను ఇలా అనకూడదు. ఆయన వ్యాఖ్యలకు ప్రజలు ఇష్టపడలేదు' అని తన గెలుపునకు గల కారణాన్ని అవధేశ్ చెప్పారు.

రాజకీయ రంగంలోకి ఇలా..

న్యాయశాస్త్రంలో పట్టభద్రుడైన అవధేశ్ ప్రసాద్.. తన 21వ ఏట క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. అతను చరణ్ సింగ్కు చెందిన భారతీయ క్రాంతి దళ్లో చేరాడు. 1974లో అయోధ్య జిల్లాలోని సోహవాల్ నుంచి తన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాడు. ఎమర్జెన్సీ సమయంలో,ఆయన ఎమర్జెన్సీ వ్యతిరేక సంఘర్ష్ సమితికి ఫైజాబాద్ జిల్లా కో-కన్వీనర్గా పనిచేశాడు. ఆ సమయంలో ఆయన అరెస్టయ్యాడు. జైలులో ఉన్నప్పుడు ఆయన తల్లి మరణించింది. ఆమె అంత్యక్రియలకు హాజరు కావటానికి కూడా అతను పెరోల్ పొందలేకపోయాడు. ' నేను మా అమ్మను (ఆమె చివరి క్షణాల్లో) చూడలేకపోయాను. ఎమర్జెన్సీ కాలంలో నేను జైలులో ఉన్నాను. ఆమె మృతదేహాన్ని ఐదు రోజులు ఉంచారు. కానీ అమ్మ చివరి దర్శనం చేసుకోలేకపోయాను. నేను జైల్లో ఉన్నప్పుడు మా అమ్మ నన్ను కలవటానికి వచ్చింది. ఆ సమయంలో ఆమె చాలా సంతోషంగా ఉంది' అని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఎమర్జెన్సీ తర్వాత, అవధేశ్ ప్రసాద్ పూర్తి స్థాయి రాజకీయ నాయకుడిగా మారటానికి న్యాయవృత్తిని విడిచిపెట్టాడు. 1981లో అప్పటి లోక్సభ ఉపఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి రాజీవ్ గాంధీపై పోటీ చేసిన లోక్దళ్ అభ్యర్థి శరద్ యాదవ్కు కౌంటింగ్ ఏజెంట్గా అమేథీలో ఉండటంతో అవధేశ్ ప్రసాద్ తన తండ్రి అంత్యక్రియలకు హాజరు కాలేదు. 'చౌదరి చరణ్ సింగ్ నన్ను తన కారులో కూర్చోబెట్టి, 'అవధేష్ జీ, ఎన్నికలు ముగిసిన తర్వాతే మనం తిరిగి వెళ్లగలం' అని చెప్పాడు. నేను కౌంటింగ్ ఏజెంట్ని. మా నాన్న మరణవార్త తెలియగానే చివరిసారిగా ఆయనను చూడాలా లేక నా రాజకీయ గురువు చౌదరి చరణ్ సింగ్ మాట వినాలా అనే సందిగ్ధంలో పడ్డాను. నేను చరణ్ సింగ్ ఆదేశాలను అనుసరించి 14 రోజుల తర్వాత ఇంటికి వెళ్లాను'అని ఆయన గుర్తు చేసుకున్నాడు. అవధేశ్ ప్రసాద్.. 1992లో ఎస్పీని ప్రారంభించినప్పుడు ములాయంసింగ్ యాదవ్ పక్షాన నిలిచారు. ఆ తర్వాత ఆయన పార్టీ జాతీయ కార్యదర్శిగా, కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యునిగా నియమితులయ్యారు. ఇప్పుడు ఎస్పీలో అతిపెద్ద దళిత నాయకుడిగా ఉన్నాడు. 'ఇది(ఫైజాబాద్ ఎంపీగా) నా విజయం కాదు. ఇది అయోధ్యలోని గొప్ప వ్యక్తుల విజయం' అని అవధేష్ ప్రసాద్ చెప్పాడు.



# లైగర్ బ్యూటీ చిల్ మూడ్ ఫోజ్

బాలీవుడ్ స్టార్ నటుడు చుంకీ పాండే కూతురు అనన్య పాండే బాలీవుడ్ లో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. టాలీవుడ్ లో విజయ్ దేవరకొండతో కలిసి లైగర్ సినిమాలో నటించింది. లైగర్ సినిమా నిరాశ పరచడంతో బాలీవుడ్ కే పరిమితం అయ్యింది. / ప్రస్తుతం హిందీలో రెండు మూడు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాధారణంగా అనన్య పాండే రెగ్యులర్ గా స్కిన్ షో ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. కానీ ఈసారి స్కిన్ షో చేయకుండా విభిన్నమైన ఔట్ ఫిట్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కాస్ట్యూమ్ లో కూడా భలే ఉందే అంటూ నెటిజన్స్ అనన్య పాండే షేర్ చేసిన ఈ పిక్స్ గురించి మాట్లాడుతున్నారు. చిల్ మూడ్ లో ఉన్నట్లుగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి ఆకట్టుకుంది. లైట్ పింక్ కలర్ డ్రెస్ లో అందాల అనన్య పాండేను చూడటం బాగుంది అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో అనన్య పాండే గత ఫోటోల మాదిరిగానే ఈ ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో మళ్లీ ఈ అమ్మడు సినిమాలు చేయాలని కోరుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. స్టార్ హీరోలకు ముందు ముందు ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ అయ్యే అవకాశాలు లేక పోలేదు అన్నట్లుగా కూడా కొందరు సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# రకుల్ చిట్టి నడుము.. ఎంతగా తిప్పేస్తోందో...

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పంజాబీ క్యూటీ రకుల్ ప్రీత్ సింగ్.. తెలుగు సినిమాలో నటించి మూడేళ్లు దాటిపోయింది. కొండపొలం మూవీ తర్వాత ఒక్క తెలుగు చిత్రంలో కూడా కనిపించలేదు. మంచి స్టోరీ దొరికితే మళ్లీ రీఎంట్రీ ఇచ్చి వరుస చిత్రాలు చేసేందుకు చూస్తోంది ఈ ముద్దుగుమ్మ. త్వరలోనే ఇండియన్-2 మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇది డైరెక్ట్ తెలుగు సినిమా కాకపోయినా.. భారతీయుడు-2గా డబ్ అవుతోంది. / విలక్షణ నటుడు కమల్ హాసన్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో వస్తున్న ఈ సినిమాలో రకుల్ జర్నలిస్ట్ రోల్ లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మూవీతో సౌత్ లో భారీ హిట్ కొట్టాలని ట్రై చేస్తోంది రకుల్. అయితే టాలీవుడ్ కు గ్యాప్ ఇచ్చిన రకుల్.. బాలీవుడ్ లో మాత్రం వరుసగా సినిమాలు చేస్తోంది. ఫలితంతో సంబంధం లేకుండా హిందీ మూవీల్లో నటిస్తోంది. తాజాగా మరో మూవీ సెట్స్ లో అడుగు పెట్టినట్లు తెలిపింది. బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగణ్ సరసన దే దే ప్యార్ దే మూవీలో రకుల్ యాక్ట్ చేస్తోంది. ఈ సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నట్లు రీసెంట్ గా అప్డేట్ ఇచ్చింది. అయితే సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తూ సందడి చేస్తుంటోంది. రకరకాల ఔట్ ఫిట్స్ లో పోజులు ఇచ్చి గ్లామర్ షో చేస్తుంటోంది. ఒక్కోసారి దోబురీచులాడే అందాలతో మైమరపిస్తుంటోంది. %ూశ్రీంశీ =ఝు౧% - సమంత ఇంకా కోలుకోలేదా? అవన్నీ అందులో భాగమేనా? తాజాగా రకుల్ నయా పిక్స్ ను షేర్ చేసింది. స్టైలిష్ డ్రెస్ లో దిగిన కొత్త ఫోటోలను పోస్ట్ చేసింది. క్రేజీగా క్యాప్షన్ కూడా ఇచ్చింది. నడముతో స్టిల్ ఇచ్చిన అమ్మడు ఘాటుగా మరోసారి తానేంటో ప్రూవ్ చేసింది. ఇటీవల థైస్ షోతో కుర్రాళ్ల మతులు పోగొట్టింది. ఇప్పుడు నడుము ఒంపులు చూపిస్తూ ఫిదా చేస్తోంది.

ఆ అందాలతో నెటిజన్లను కవ్విస్తోంది. ఓర చూపులతో అందరినీ అట్రాక్ట్ చేస్తోంది. ప్రస్తుతం ఆమె పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా రకుల్ నయా పిక్స్ ను షేర్ చేసింది. స్టైలిష్ డ్రెస్ లో దిగిన కొత్త ఫోటోలను పోస్ట్ చేసింది. క్రేజీగా క్యాప్షన్ కూడా ఇచ్చింది. నడముతో స్టిల్ ఇచ్చిన అమ్మడు ఘాటుగా మరోసారి తానేంటో ప్రూవ్ చేసింది. ఇటీవల బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీని రకుల్ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కొన్నాళ్లు ప్రేమాయణం నడిపి.. ఫిబ్రవరిలో వివాహం చేసుకుంది. రీసెంట్ గా హనీమూన్ కు వెళ్లింది ఈ జంట. పస్ ఫిక్ సముద్రంలో ఉన్న చిన్న దేశం ఫిజి ఐస్ ల్యాండ్స్ లో ఫుల్ ఎంజాయ్ చేసింది. ఆ సమయంలో బికినీలో దర్శనమిచ్చింది రకుల్. తన అందాలతో అందరినీ క్లీన్ బౌల్డ్ చేసింది. ఇప్పుడు చీరలో మాయ చేస్తోంది ఈ అమ్మడు.



# మ్యారీడ్ బ్యూటీ స్టన్నింగ్ లుక్



మ్యారీడ్ బ్యూటీ స్టన్నింగ్ లుక్ వైరల్ దివ్య ఖోస్లా కుమార్ తాజా చిత్రం 'సావి' ప్రస్తుతం థియేటర్లలో ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఈ చిత్రం విజయం గురించి చర్చ సాగుతుండగానే.. దివ్య ఖోస్లా కుమార్ ఇన్ స్టాలో వేవ్స్ క్రియేట్ చేస్తోంది. దివ్య తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ప్రఖ్యాత గ్రాజియా మ్యాగజైన్ కవర్ పేజీ కోసం దివ్య ఖోస్లా కుమార్ ఇచ్చిన ఫోజులు గుబులు రేపుతున్నాయి. దివ్య ఖోస్లా స్వతహాగానే గట్సీ అండ్ డేరింగ్ గాళ్. దానికి తగ్గట్టుగానే తాజా ఫోటోషూట్ లో స్ట్రైకింగ్ ఫోజులతో కట్టి పడేస్తోంది. దివ్యా సొగసైన శైలిని అందంగా ఎలివేట్ చేయడంలో ఫోటోగ్రఫీ పనితనాన్ని ప్రశంసించి తీరాలి. / దివ్య అద్భుతమైన ఫ్లోరల్ ఫ్రాకు ధరించిన స్టిల్.. దానికి పూర్తి భిన్నంగా మరో రెండు రకాల డిజైనర్ దుస్తుల్లోను దివ్య అందంగా కనిపించింది. ఇందులో తూనీగ తరహాలో దివ్య స్పెషల్ లుక్ కూడా ఎంతో ఇంప్రెస్సివ్ గా కనిపిస్తోంది. మేకప్ ఆర్టిస్ట్ శ్రద్ధా నాయక్, హెయిర్‌స్టైలిస్ట్ నికితా మీనన్ దివ్య స్టైలింగ్ కి అదనపు ఎలివేషన్ ఇచ్చారు. తాజా ఫోటోషూట్ నుంచి అందమైన డిజైనర్ ఫోటోలపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి స్నాప్ వెనుక ఉన్న కళాత్మక ప్రయత్నాన్ని అభినందిస్తూ లైక్ లు, వ్యాఖ్యలతో పోస్ట్‌ను నింపారు. అభినయ్ డియో దర్శకత్వం వహించిన 'సావి' చిత్రంలో దివ్యా ఖోస్లా కుమార్ ప్రధాన పాత్రలో నటించారు. అనిల్ కపూర్, హర్షవర్ధన్ రాణే తదితరులు నటించారు. విశేష్ ఫిల్మ్స్ - టి-సిరీస్ ఫిల్మ్స్ పతాకాలపై ముఖేష్ భట్, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విశాల్ మిశ్రా, జావేద్-మోహ్సిన్, పియూష్ శంకర్, అర్కాదీప్ కర్మకర్ ఈ చిత్రానికి స్వరకర్తలు. చిన్మే సలాస్కర్ సినిమాటోగ్రఫీ అందించారు. షాన్ మొహమ్మద్ ఈ చిత్రానికి ఎడిటింగ్ అందిస్తున్నారు. దివ్య ఖోస్లా కుమార్ ప్రముఖ నిర్మాత, టి సిరీస్ అధినేత భూషణ్ కుమార్ సతీమణి అన్న సంగతి తెలిసిందే. పలు తెలుగు చిత్రాల్లోను దివ్య నటించారు.

# మత్తెక్కిస్తున్న మానుషి అందాలు





తక్కువ సమయంలో హీరోయిన్ గా కూడా ఎక్కువ సినిమాలు చేసింది. మత్తెక్కిస్తున్న మానుషి అందాలు 67వ ప్రపంచ సుందరి 2017 కిరీటం ను దక్కించుకున్న ముద్దుగుమ్మ మానుషి చిల్లర్. ఈ అమ్మడు హరియాణాలో పుట్టింది. వైద్య విద్యను అభ్యసిస్తూ ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొంది. తక్కువ సమయంలో హీరోయిన్ గా కూడా ఎక్కువ సినిమాలు చేసింది.

/ ఈ అమ్మడు మోడలింగ్ లో కూడా దూసుకు పోతుంది. ఈ మధ్య కాలంలో ఈమె నుంచి వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకున్నా కూడా మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. అందుకు కారణం సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు అనడంలో సందేహం లేదు.

తల్లి తండ్రి ఇద్దరూ డాక్టర్లు అయినా కూడా మానుషి చిల్లర్ మోడలింగ్ మరియు నటనపై ఆసక్తితో మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంది. అందంతో పాటు మంచి ప్రతిభ ఉన్న ముద్దుగుమ్మ అంటూ పేరు దక్కించుకోవడం మాత్రమే కాకుండా కిరీటం ను కూడా సొంతం చేసుకుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లీ వేజ్ షో తో పాటు కవ్వించే విధంగా చూస్తూ ఉన్న ఈ అమ్మడికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. అందాల ముద్దుగుమ్మ మానుషి అందానికి ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే అని మరోసారి నిరూపితం అయ్యింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ లో ఒకటి రెండు సినిమాల్లో నటిస్తుంది. మరి కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.

ముందు ముందు బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో ఈ అమ్మడు నిలవడం ఖాయం అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు.